

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## అనంతపురం శ్రీ సత్యసాయి

ఆదివారం, 08 మార్చి 2026

పేజీలు 15


### మోహిని అలంకరణలో

# భక్తులకు దర్శనమిచ్చిన ఖాద్రీశుడు



4లో

కదిరి, మేజర్ న్యూస్:

శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి మోహిని అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. తిరుమాడ వీధుల్లో విద్యుత్ దీప కాంతుల మధ్య మోహిని అలంకరణ లో ఊరేగిన దేవదేవుని తిలకించేందుకు భక్తులు పోటీపడ్డారు. ప్రత్యేక పూజలు ,అభిషేకాలు, యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంట పోత్సవానికి శ్రీవారిని చేర్చారు. ఆచార్య పృథ్వీకులు మంత్రోచ్ఛారణల మధ్య మోహిని ఉత్సవం నిర్వహించారు.

- అశేషంగా తరలివచ్చిన భక్తులు
- భక్తులతో కిటాకిటలాడిన ఆలయ పరిసరాలు
- స్వామివారి పల్లకి చుట్టూ జడలు
- మోహిని అలంకరణను చూసి ముగ్ధులైన భక్తులు..



### అనంతపురం అర్బన్‌కు

# రెగ్యులర్ తహశీల్దార్‌ను ఎప్పుడు నియామిస్తారో?



03

- ఐదు నెలలుగా ఇన్‌చార్జ్‌లతోనే నెట్టుకొస్తున్నారు
- సకాలంలో సమస్యలు పరిష్కారం కాక ప్రజలకు అవస్థలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్

జిల్లా కేంద్రమైన అనంతపురము అర్బన్‌కు దాదాపు ఐదు నెలలుగా రెగ్యులర్ తహశీల్దార్ లేక... ఇన్‌చార్జ్ తహశీల్దార్‌తోనే నెట్టుకొస్తున్నారు. అత్యధిక నగర జనాభా, నాలుగు గ్రామ పంచాయతీలు కలిగిన అనంతపురము అర్బన్ తహశీల్దార్ కార్యాలయానికి రోజు భూ సమస్యలు, ఇళ్ల స్థలాల వివాదాలు, వివిధ సర్టిఫికెట్ల కోసం కార్యాలయానికి ప్రజలు వస్తున్నారు. అయితే కార్యాలయంలో సమస్యలు చెప్పుకోవడానికి రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురౌతున్నారు. పనుల నిమిత్తం కార్యాలయంలో పనిచేసే కింది స్థాయి ఉద్యోగులు..సర్టిఫికెట్లు, ప్రజల సమస్యలను బట్టి... ప్రతి పనికి మాముళ్లు ఇవ్వనిదే.. పనులు చేయడం లేదని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

మాముళ్లు ఇవ్వకపోతే..వారాలు తరబడి కార్యాలయం చుట్టు తిప్పుకుంటున్నారని ఆర్జీదారులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రెగ్యులర్ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న గత నెల హరికుమార్ అక్టోబర్ నెలలలో సెలవుపై వెళ్ళాడు. అప్పటినుంచి ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా రూరల్ మండల తహశీల్దార్ మోహన్‌కుమర్ గత నెల ఫిబ్రవరి 28 వరకు విధులు నిర్వహించారు. అయితే ఎక్కువగా రూరల్ మండలలో ఎక్కువగా భూ సమస్యలు ఉండటం, రెగ్యులర్ గా క్యాంపులు, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు, జూమ్ కాన్ఫరెన్స్‌లు, కోర్టు కేసులు, ప్రోటోకాల్ డ్యూటిలకే ఆయనకు సమయం సరిపోయింది. రెగ్యులర్‌గా కార్యాలయంలో అందుబాటులో ఉండకపోవడంతో...ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే మార్చి 1 నుంచి అనంతపురం అర్బన్ కు తహసిల్దారుగా (ఎఫ్ఎసి) గా..



02

### ప్రేమను వరం లాగా, అభిమానాన్ని శిఖరంలాగా చూపించే ప్రతి మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

– పరిటాల సునీత

**రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన పరిటాల సునీతమ్మపై స్పెషల్ స్టోరీ..**

రామగిరి మేజర్ న్యూస్:

స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. తన ప్రేమను వరం లాగా అభిమానాన్ని శిఖరంలాగా చూపించే ప్రతి మహిళా మణికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, ధైర్యానికి నిలువెత్తు రూపంగా నిలిచిన పరిటాల సునీతమ్మ పై స్పెషల్ స్టోరీ... పరిటాల సునీతమ్మ రాజకీయ ప్రస్థానం నిజంగా స్ఫూర్తిదాయకం. ఫ్యాక్షనిజం కోరల్లో చిక్కుకున్న అనంతపురం జిల్లాలో, ఒక సాదాసీదా గృహిణి స్థాయి నుండి రాష్ట్ర మంత్రి వరకు ఆమె ఎదిగిన తీరు ఒక అద్భుత పోరాటం.


## శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము

కదిరి పట్టణము - శ్రీ సత్యసాయి జిల్లా ఫోన్ నెం: 08494 - 221066, 221366

2026 సం॥ శ్రీవారి బ్రహ్మరథోత్సవమునకు ఆహ్వానము

10-03-2026 (మంగళవారము) ఉ॥8:00గం॥ల నుండి ప్రారంభమగును





శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మరథోత్సవము (తేరు)

10-03-2026 (మంగళవారము) ఉ॥8:00గం॥ల నుండి ప్రారంభమగును

యావన్మంది భక్తాదులు శ్రీవారి బ్రహ్మరథోత్సవమునకు (తేరు) విచ్చేసి, వీక్షించి తరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము.

| తేది | వారం | ఉత్సవములు |
|---|---|---|
| 08-03-2026 | ఆదివారము | ప్రజా గరుడోత్సవము |
| 09-03-2026 | సోమవారము | గజ వాహనం |
| 10-03-2026 | మంగళవారము | బ్రహ్మ రథోత్సవం (తేరు) |
| 11-03-2026 | బుధవారము | అశ్వ వాహనం |
| 12-03-2026 | గురువారము | తీర్థ వాది |
| 13-03-2026 | శుక్రవారము | పుష్ప యాగోత్సవం |



శ్రీ.వెండిదండి శ్రీనివాస రెడ్డి
ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణ అధికారి





గౌ॥శ్రీ॥కందికుంట వెంకటప్రసాద్ గారు
కదిరి శాసన సభ్యులు

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్

**నార్పల మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటి సంవత్సరం ఎకనామిక్స్ పరీక్ష జరుగుతున్న సమయంలో ఆయన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, హాల్ టికెట్ పరిశీలన, ఇన్విజిలేటర్ల విధులు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా మరియు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప పాల్గొని పరీక్షల నిర్వహణ గురించి కలెక్టర్‌కు వివరించారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు.

## సివిల్స్ ఫలితాల్లో జస్వంత్ చంద్ర
# సత్తా చాటడం రాష్ట్రానికే గర్వకారణం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సివిల్స్ ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ జిల్లాకు చెందిన తెలుగు బిడ్డ జస్వంత్ చంద్ర ఆల్ ఇండియా 23వ ర్యాంక్ సాధించి తన తల్లి,తండ్రి చిరకాల కోరికను నెరవేర్చి కలెక్టర్ గా ఎంపిక అవ్వడం రాష్ట్రానికి, తెలుగువారికే గర్వకారణమని కాపునాడు రాయలసీమ జోన్5 అధ్యక్షులు పూల పాండురంగయ్య అన్నారు. 2023 సంవత్సరంలో సివిల్స్ ఫలితాలలో జస్వంత్ చంద్ర ఆల్ ఇండియా 85వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్ పొంది ప్రస్తుతం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీనందు శిక్షణ పొందుతున్నారు.. పట్టువీడని విక్రమార్కుడిలా పోరాడి నేడు ఉత్తమర్యాంక్ కనబరచి కలెక్టర్ గా ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.

## ప్రేమను వరం లాగా,
## అభిమానాన్ని శిఖరంలాగా చూపించే
## ప్రతి మహిళకు అంతర్జాతీయ
# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..
– పరిటాల సునీత

▸▸ మొదటి పేజీ తరువాయి

సునీతమ్మ జీవిత విశేషాలతో కూడిన ప్రత్యేక కథనం మీకోసం పరిటాల సునీతమ్మ ప్రస్థానం గృహిణి నుండి నాయకురాలిగా..పరిటాల రవీంద్ర ధర్మపత్నిగా కేవలం ఇంటికే పరిమితమైన సునీతమ్మ జీవితం, ఆయన మరణంతో ఒక్కసారిగా మలుపు తిరిగింది. భర్తను కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ, కన్నీళ్లను ఆయుధంగా మార్చుకుని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. పరిటాల కుటుంబం అంటేనే ధైర్యానికి మారుపేరు, అనంతపురం జిల్లా రాజకీయాలంటేనే ఆధిపత్య పోరుకు నిలయం. అటువంటి వాతావరణంలో తనపై ఎన్ని కుట్రలు జరిగినా, ఎన్ని బెదిరింపులు వచ్చినా ఆమె వెనకడుగు వేయలేదు. తన సొంత గడ్డ రాప్తాడు నియోజకవర్గం పై పట్టు సాధించి, వరుస విజయాలతో ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు.అటు అభివృద్ధిని, ఇటు తన వర్గీయుల రక్షణను సమానంగా చూసుకుంటూ "అమ్మ"గా పేరు తెచ్చుకున్నారు.ప్రజా సేవలో 'సునీతమ్మ' రాష్ట్ర మంత్రిగా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఆమె ఎంతో కృషి చేశారు.డ్వాక్రా మహిళల సంఘాల బలోపేతానికి పెద్దపీట వేశారు.పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పేదలకు రేషన్ సజావుగా అందేలా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.పేద ఆడపిల్లల సంక్షేమం కోసం పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించడం ద్వారా వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపారు.అధికారం అంటే అహంకారం కాదు.. పేదవాడి కన్నీరు తుడిచే అవకాశం." – ఈ సూత్రాన్నే ఆమె తన రాజకీయ జీవితాంతం పాటించారు.నేటి మహిళలకు ఆమె ఇచ్చే సందేశం పరిటాల సునీతమ్మ జీవితం నేటి తరం మహిళలకు ఒక గొప్ప పాఠం. కష్టాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా, పోరాడే తత్వం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆమె నిరూపించారు. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, వారు నిర్ణయాధికారాల్లో భాగస్వాములు కావాలని ఆమె ఎప్పుడూ ఆకాంక్షిస్తారు.ఓటమి ఎరుగని పోరాట పటిమ, చెదరని చిరునవ్వు, తన ప్రాంతం పట్ల మమకారం.ఇవే సునీతమ్మ ఒక గొప్ప నాయకురాలిగా నిలబెట్టాయి. మహిళా దినోత్సవం వేళ ఇలాంటి ధీరవనితను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం. సూర్య దినపత్రిక తరఫున ఇలాంటి మహిళా మణులందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు అందిస్తున్నాము.

## డిఎస్పి ఆధ్వర్యంలో
# కార్డెన్ సర్చ్...



### భారీ గా వాహనాలు స్వాధీనం



**హిందూపూర్ మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని మోడల్ కాలనీ లో డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్డెన్ సెర్చ్ లో రికార్డులు సరిగ్గా లేని 55 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. హిందూపురం పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ దేయంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. హిందూపురం మోడల్ కాలనీలో కార్డెన్ సర్చ్ ద్వారా 50 మంది పోలీసులతో తనిఖీలు నిర్వహించారు. అనుమానిత ఇళ్లను జెల్లడి పట్టారు,ఈ తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు, ద్విచక్ర వాహనాలు పోలీసులు గుర్తించి సీజ్ చేసినట్లు డిఎస్పి మహేష్ పేర్కొన్నారు.తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలని, నంబర్ ప్లేట్లు స్పష్టంగా ఉండాలని ఆయన తెలిపారు, అదేవిధంగా పట్టణంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకే తరచు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.నేరస్తులను పట్టుకోవడంలో పోలీసులకు సీసీ కెమెరాలు ఎంతో సహాయపడుతోందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డేల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి

### రేణుమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అన్ని రంగాల్లో పురుషులతోపాటు మహిళలు రాణించాలని ఉన్నత పాఠశాల హెచ్.ఎం సాకే భాస్కర్, ఎస్ ఎల్ ఎన్ కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం బి. హనుమప్ప ఆకాంక్షించారు. మండలంలోని రేణుమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్.ఎం సాకే భాస్కర్ అధ్యక్షతన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించగా, ఎస్ ఎల్ ఎన్ కాలనీ హెచ్.ఎం బి. హనుమప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు సాకే భాస్కర్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలకు కూడా అవకాశాలతో పాటు, హక్కులు, గౌరవం దక్కాలని తెలిపారు. మహిళా సాధికారత సాధించాలంటే వారికి స్వేచ్ఛను, సమానత్వాన్ని, వారి నిర్ణయాలు వారే తీసుకునే శక్తిని ఇవ్వాలని పేర్కొన్నారు. ఎస్ ఎల్ ఎన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి హనుమప్ప మాట్లాడుతూ మహిళలు వారి కలలను సాకారం చేసుకునేందుకు వారి భద్రతకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని గుర్తు చేశారు. ప్రతి మహిళ తనలో ఉన్న శక్తిని గుర్తించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు ఎం. వసంతమ్మ,ఎం. వరలక్ష్మి, టి. నాగవేణి, వై. రామాంజనమ్మ, ఎన్. సుమియా బేగం, ఎస్. సునీత, అంగన్వాడి కార్యకర్తలు నాగలక్ష్మి, చాముండి, నందిని, మధ్యాహ్న బడి భోజన ఏజెన్సీ నిర్వాహకురాలు ఎర్రెమ్మ ను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్న, గౌరీ శంకర్, ప్రత్యేక అధికారి పద్మావతి, ఉరవకొండ ఎంపీడీవో యాడికి తహసిల్దార్ మరియు వజ్రకరూర్ తహసిల్దార్ మండలంలోని డీలర్లు తహసిల్దార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## అక్షర రూప శిల్పులు..
# ఆదర్శ మహిళా మూర్తులు
### మాకొడి ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

శెట్టూరు, మేజర్ న్యూస్ : ఒక చేత్తో కుటుంబాన్ని, మరో చేత్తో దేశ భవిష్యత్తును (విద్యార్థులను) తీర్చిదిద్దే గొప్ప శక్తి మహిళ, రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మాకొడి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయురాళ్ల కృషిని అభినందిస్తూ తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధిలోను, విద్యార్థుల క్రమశిక్షణలోను కీలక పాత్ర పోషిస్తున్న రమాదేవి, ఉషారాణి, మరియు శిరీషకి ఈ సందర్భంగా ప్రత్యేక గౌరవం లభించింది. ఆదివారం సెలవు కావడంతో ముందస్తుగానే శనివారం పాఠశాల ఆవరణలో ఈ వేడుకను నిర్వహించారు. మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తున్న వీరిని సహచర ఉపాధ్యాయులు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, నాగిరెడ్డి, ఓబులేష్, నాగభూషణ శాలువాలతో సత్కరించి, వారి నిరంతర కృషిని కొనియాడారు. ?మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలుస్తున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మహిళల పట్ల గౌరవాన్ని మరింత పెంపొందిస్తాయి.

## గంజాయి మత్తు రహిత రాష్ట్రంగా
# తీర్చిదిద్దడమే పోలీసుల ధ్యేయం

### రూరల్ డిఎస్పి మహబూబ్ బాషా



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడంలో భాగంగా బుక్కరాయ సముద్రం చెరువు కట్టపై కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని డిఎస్పి మహబూబ్ బాషా తెలిపారు. మండల పరిధిలో సాయిబాబా చెరువు కట్ట, జనచైతన్య కాలనీలో వాహనాలను, అనుమానిత గృహాలను తనిఖీ చేశారు. నిషేధిత గంజా, అక్రమ మద్యం, ఆయుధాలపై తనిఖీ నిర్వహించారు. ప్రజలు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని ప్రశాంతంగా జీవనం సాగించాలన్నారు. చెడు అలవాట్లపై దృష్టి సారిస్తే పోలీసుల ఈగల్ ఐ నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. చెరువుకట్టపై మద్యం తాగిన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన డ్రోన్లతో నిఘా పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐలు పుల్లయ్య, శ్రీ హర్ష శేఖర్ ఎస్సైలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నసనకోట ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు..
### – దేవాదాయ శాఖ అధికారి వెంకటేష్



**రామగిరి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో ప్రఖ్యాతి గాంచిన నసనకోట ముత్యాలమ్మ ఆలయం లో గల హుండీని 33 రోజులకు హుండీ లెక్కింపు చేయగా 2,20,655 రూపాయలు వచ్చినది . హుండీ కార్యక్రమంలో దేవాదాయ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి మరియు రామగిరి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్,రామగిరి ఏఎస్ఐ ప్రసాద్, రామగిరి మరియు ముత్యాలమ్మ పల్లి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది .

# " రైల్వేలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.."



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రైల్వేలో నిర్వహించారు. స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైల్వే మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ అధ్యక్షురాలు మమత గుప్తా, ఎడిఆర్ఎం సుధాకర్, మహిళా సంక్షేమ సంఘం ఉపాధ్యక్షురాలు సునిత, డిపిఓ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్,ఏపిఓ వి.కల్పన పలువురు మాట్లాడుతూ.. మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం అవగాహన కల్పించడం మహిళా దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఐక్యరాజ్యసమితి ఈఏడాది ప్రకటించిన మహిళా దినోత్సవం థీమ్ " మహిళలకు సమాన హక్కులు, న్యాయం అందేలా ప్రపంచవ్యాప్తంగా చర్యలు తీసుకోవాలనే సందేశాన్ని ఈ థీమ్ తెలియజేస్తోందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి శతాబ్దానికి పైగా సుదీర్ఘమైన చరిత్ర ఉందని 20వ శతాబ్దం ప్రారంభంలో మహిళల హక్కుల కోసం జరిగిన కార్మిక ఉద్యమాల నుంచి ఈ దినోత్సవానికి ఆవిర్భావం జరిగింది. 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మార్చి 8న మహిళా దినోత్సవంగా ప్రకటించిందన్నారు.
మహిళల సాధికారత, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలపై చర్చలు, సదస్సులు, అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల పాత్రను గౌరవిస్తున్నారు. అధికారిక ప్రకటన కార్యక్రమం ముగించుకొని కార్యక్రమంలో పాల్గొన్న డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ..మహిళలు కుటుంబం నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళా శక్తి సమాజ అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య అవగాహన నిమిత్తం ప్రత్యేక హెల్త్ క్యాంపులు, లలితకళల పోటీలు నిర్వహించి, అత్యుత్తమ ప్రతిభా కనబరిచిన మహిళలకు మొమెంటోలను అందజేశారు. రైల్వే పర్సనల్ బ్రాంచి ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూధనరావు విశిష్ట వ్యాఖ్యానంలో జరిగిన కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు మనోజ్, జి బి ఎస్ శ్రీనివాస్, కె.శ్రీనిభాస్, పూర్ణచంద్రరావు, సీనియర్ డి ఎం ఓ డాక్టర్ హరిత, పర్సనల్ బ్రాంచి సిబ్బంది, రైల్వే మహిళా సంక్షేమ సంఘం గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### 11 నుంచి నాగర్ కోయిల్-చర్లపల్లి మధ్య

# అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్..

### - సాధారణ ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో దూర ప్రయాణ సౌకర్యం




**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ భారత రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భారతీయ రైల్వే కొత్తగా నాగర్ కోయిల్- చర్లపల్లి- నాగర్ కోయిల్ మధ్యా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సేవలను ఈనెల 11 నుండి ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలను అనుసంధానిస్తు ఈరైళ్ళను ప్రవేశ పెడుతున్నట్లు సమాచారం. 17041 / 17042 నంబర్లతో నడిచే ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వారానికి ఒకసారి సేవలు అందించనుంది. చర్లపల్లి నుంచి బయలుదేరే రైలు నల్గొండ,మిర్యాలగూడ, సత్తెనపల్లి,గుంటూరు, తెనాలి,బాపట్ల,ఒంగోలు, నెల్లూరు,రేణిగుంట, కాట్పడి, జోలార్ పేట్, సేలం,ఈరోడ్, కోయంబత్తూర్, పాల్ఘాట్ త్రీస్సూర్, ఎర్నాకులం, కోట్టాయం, కొల్లం మార్గంగా నాగర్ కోయిల్ కు చేరుకుంటుంది. సుమారు 1500 కిలోమీటర్లకు పైగా దూరం ప్రయాణించే ఈ రైలు సుమారు 30 నుంచి 31 గంటలలో గమ్యస్థానానికి చేరుకుంటుంది. సాధారణ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈరైలులో స్లీపర్ క్లాస్ బోగీలు, జనరల్ బోగీలు, చార్జింగ్ పాయింట్లు, బయోటాయిలెట్లు, సీసీటీవీ కెమెరాలు వంటి ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ అమృత్ భారత్ రైలు సేవలు ప్రారంభమవడంతో దక్షిణ భారత రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం లభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### ఐసిడిఎస్ సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఈ నెల 8న ( నేడు ఆదివారం ) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. శనివారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ స్థాయి మహిళా దినోత్సవాన్ని మాస్టర్ సివివి నగర్ శ్రీ వీరశైవ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐసిడిఎస్ సారధ్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మెప్మా, వెలుగు ప్రాజెక్టు అధికారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల్లో పనిచేసే మహిళా ఉద్యోగులు, స్థానిక మహిళా ప్రజాప్రతినిధులు, వెలుగు యానిమేటర్లు, డ్వాక్రా సంఘాలు, సూపర్వైజర్లు, అంగన్వాడీలు, పెద్ద ఎత్తున మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి హాజరుకావాలని తెలిపారు. మహిళా సాధికారత, లింగ వివక్ష, బాల్య వివాహాల నిర్మూలన వంటి రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను గౌరవ అతిథులుగా ఆహ్వానించి, సత్కరిస్తున్నట్లు గుర్తు చేశారు.

## డిప్యూటీ కలెక్టర్ ఎస్ మహబూబ్ బాషాకు వీడ్కోలు సభ

### శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించిన రెవెన్యూ సిబ్బంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎస్ మహబూబ్ బాషా డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందడం అభినందనీయమని, ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉరవకొండ నియోజకవర్గ ప్రత్యేక అధికారిని టి. పద్మావతి, తహసిల్దార్ భోగన్న గౌడ్, వజ్రకరూర్ తహసిల్దార్ నరేష్ కుమార్, ఎంపీడీవో రవి ప్రసాద్ ఆకాంక్షించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ ఎస్. మహబూబ్ భాషా కు రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో పూలమాలలు వేసి సత్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ తహసిల్దార్ గా ఎస్. మహబూబ్ బాషా ప్రజలకు ఉత్తమ సేవలు అందించినట్లు గుర్తు చేశారు. సిబ్బంది పట్ల ఎప్పుడు అసహనం ప్రదర్శించలేదని, ప్రజాసేవలో మనమందరం సమన్వయంతో విధులు నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని సిబ్బందిని ఎంతగానో ప్రోత్సహించే వారని కొనియాడారు. రెవెన్యూ కార్యాలయంలో ప్రతి ఒక్కరూ డిప్యూటీ కలెక్టర్ ఎస్. మహబూబ్ బాషా సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు రెవెన్యూ సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, డీలర్లు, రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు శనివారం ఎక్కువ జామునే లక్ష్మీ సమేత నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు ధీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవముత్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఆలయ అర్చకులు గుండు రావ్, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్‌కు రెగ్యులర్ తహశీల్దార్‌ను ఎప్పుడు నియామిస్తారో ?

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్యాలయంలో పనిచేస్తున్న డిటి రాజాకు ఉన్నతాధికారులు అప్పగించారు. ఇంత పెద్ద జిల్లా కేంద్రంకే ఇన్ చార్జీలు, ఎఫ్ ఏసిలతో నెలల తరబడి నెట్టుకొస్తున్నడంతో... ప్రజా సమస్యలు పరిష్కారం కావడంలేదని.. విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి... అనంతపురము అర్బన్ ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు రెగ్యులర్ తహశీల్దార్ ను వెంటనే నియమించాలని వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## వడదెబ్బ నివారణపై అవగాహన సదస్సు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉంతకల్లులో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎండలు ఎక్కువ అవుతుండటం, రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగునందున వ్యవసాయ పనుల కోసం ఉదయం త్వరగా వెళ్లి పది గంటలలోపు పనులు ముగించుకొని విశ్రాంతి తీసికోవాలని, 65సంవత్సరాలు పైబడినవారు గర్భవతులు, బాలింతల తల్లులు, చిన్నపిల్లలు ఎండకు తిరగడం మానుకొవాలని, నూలు దుస్తులు ధరించాలని, ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వడదెబ్బ తగిలిన వారిని వెంటనే ఆస్పత్రి తీసుకొని వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, సర్పంచ్ ముక్కన్న, ఎంపీటీసీ కంచప్ప, ఆశా కార్యకర్తలు లక్ష్మి, వన్నూరమ్మ, శాంతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ప్రజాప్రతినిధుల కోర్టు వ్యవహారాలపై

# ప్రచారం చేస్తే శిక్షిస్తాం

### తప్పుడు ప్రచారాలు చేయడం చట్టపరమైన నేరం

### ఆధారాలు లేని సమాచారం ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు : డీఎస్పి రవిబాబు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** సోషల్ మీడియాలో తప్పులు వార్తలు వదంతాలు వ్యాప్తి చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని డిఎస్పి రవిబాబు హెచ్చరించారు. పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ సోషల్ మీడియా, ఫేస్ బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ తదితర మాధ్యమంలో రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల పై తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను పక్కదావ పట్టిస్తున్నారని, ఇలాంటి ప్రచారాలు చేపడితే చట్టపరమైన చర్యలు చేపట్టి, క్రిమినల్ కేసులు పెడతామని డీఎస్పీ రవిబాబు హెచ్చరించారు. ఆధారాలు లేని సమాచారం ప్రచురించడం ప్రచారం చేయడం చట్టపరమైన నేరం కింద భావిస్తామన్నారు. రాజకీయ నాయకుల వ్యవహారాలపై కోర్టులో ఉన్న సివిల్ కేసులపై వాట్సప్ లో ఇష్టానుసారంగా గ్రూపుల్లో పంపిన వ్యక్తులపై పోలీసులు ఉక్కు పాదం మోపుతామన్నారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ సోషల్ మీడియా వేదిక ఫేక్ రిప్యుల్ నిర్ధారణ లేని సమాచారం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి ప్రజల్లో అనవసరమైన భయం గందరగోళానికి కారణం అవుతున్నారని పోలీసులు ఆందోళన చేపట్టామన్నారు. సివిల్ కేసులు, కోర్టులో ఉన్న వివాదాలు కేసులు, వ్యక్తిగత ఆరోపణలు, ఆధారాలు లేని అనవసర ప్రచారాలు, చేపట్టిన వ్యక్తులను, సోషల్ మీడియా ఖాతాలపై చట్టపరమైన చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు పెట్టి, ఉక్కు పాదం మోపుతామని డిఎస్పి రవిబాబు హెచ్చరించారు. ప్రచారం చేసేముందు వాస్తవిశయాలు నిర్ధారణ చేసిన తర్వాతనే ప్రచారించాలని పాత్రికేయులకు ప్రజలకు సోషల్ మీడియా వ్యక్తులకు, రాజకీయ నాయకులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు డీఎస్పీ రవిబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ హరినాథ్, రూరల్ సీఐ గణేష్ పాల్గొన్నారు.

## మెడికల్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన డ్రగ్స్ అధికారులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని మెడికల్ షాపులు, ఆర్ ఎంపీ వైద్యుల క్లినిక్ లను జిల్లా డ్రగ్స్ విభాగం అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు. అనుమతులు లేని మందుల విక్రయాలు జరుగుతున్నాయనే పిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు జరిగినట్లు తెలిసింది. జిల్లా డ్రగ్స్ విభాగం అడిషనల్ కంట్రోలర్ వీర కుమార్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ మాధవి ఆధ్వర్యంలో బృందాలుగా విడిపోయి ఏకకాలంలో పలు మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ షాపుల్లోని స్టాక్ రిజిష్టర్లు, బిల్లులు, కొనుగోలు చేసిన మందుల వివరాలు, గడువు తేదీలు, లైసెన్సుల ను నిశితంగా పరిశీలించారు. కొన్ని మెడికల్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణలో లోపాలను గుర్తించినట్లు జిల్లా డ్రగ్స్ విభాగం అడిషనల్ కంట్రోలర్ వీర కుమార్ రెడ్డి తెలిపారు. సంబంధిత మెడికల్ షాపుల యజమానులకు నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే ఆర్ ఎంపీ వైద్యులు అనుమతులు లేకుండా ఎక్కువ మోతాదులో మందులు కొనుగోలు చేసి , నిబంధనలు పాటించకుండా స్టాక్ పెట్టుకున్నట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆర్ఎంపీ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు.

## స్కిల్ హబ్‌లో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగం

### కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన ఆధ్వర్యంలో ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన సిల్క్ హబ్ లో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ జె.వి. సురేష్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్కిల్ హబ్ ద్వారా అప్లికేషన్ డెవలపర్ వెబ్ అండ్ మొబైల్ కోర్సులకు సంబంధించిన మొదటి బ్యాచ్ శిక్షణ ఈ నెల 4వ తేదీన తేదీన 30 మంది అభ్యర్థులతో ప్రారంభమై కొనసాగుతోంది అని తెలిపారు. ఈ కోర్సులు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతున్నాయని శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు ఎన్ ఎస్ డి సి ద్వారా సర్టిఫికేషన్ అందించబడుతుంది అని తెలిపారు. అదేవిధంగా శిక్షణ అనంతరం అభ్యర్థులకు ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శిక్షణ కొనసాగుతున్న నేపథ్యంలో తదుపరి బ్యాచ్‌ల కోసం నమోదు ప్రక్రియ కొనసాగుతోంది అని, 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 9182288465ను లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో సంప్రదించాలని తెలిపారు.

## మహిళా హక్కులను కాపాడుకోవడం అందరి బాధ్యత

### –ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నందిని



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మహిళా హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం అందరూ బాధ్యత అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ నందిని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎర్రగుంటలో గల ఐసిడిఎస్ కార్యాలయము నందు మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం సిడిపిఓ జయంతి, అంగన్వాడి టీచర్స్ ద్వారా వారు అందిస్తున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి సమస్యలు గూర్చి వారు ఆరాదిశారు. అనంతరం జడ్జి నందిని మాట్లాడుతూ మహిళా చట్టాల గురించి వారి హక్కుల గురించి వారు వివరించారు. ప్రతి మహిళ నేడు సమాజంలో పురుషులతో పాటు సమానంగా ఉన్నారని, మహిళలు ధైర్యంగా ముందడుగు వేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. తమ పిల్లలను ఆడపిల్ల అని చూడకుండా ఉన్నత స్థాయి వరకు చదివించాలని, కుటుంబ సభ్యులు కూడా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, అంగన్వాడి టీచర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్‌లపై మరింత నిఘా పెంచాలి

### డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి




**అనంతపురం, మేజర్ న్యూస్ :** లింగ నిర్ధారణ నిషేధ చట్ట(పిసి పిఎన్డిటి) అమలు కమిటీ తీర్మానం. జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా మరింత పటిష్టమైన నిఘా పెంచాలని పి సి పి ఎన్ డి టి చట్టం అమలు సలహా కమిటీ తీర్మానించింది. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ ఈ .బి. దేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం-అనంతపురం జిల్లాలో అమలు అనే అంశంపై సమీక్ష జరిగింది. జిల్లాలో 188 స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని , వీటిని వైద్య ఆరోగ్య బృందాలు తరచూ తనిఖీలు చేసి లింగ నిర్ధారణ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. జిల్లాలో మరో 9 స్కానింగ్ సెంటర్లు కొత్తవి ప్రారంభించేందుకు, 12 కు రెన్యువల్ అనుమతి ఇచ్చేందుకు, మరో 20 స్కానింగ్ సెంటర్ల లో సిబ్బంది, యంత్రాల మార్పులకు సమావేశం ఆమోదం తెలిపింది. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భాలు జరగకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ ,వైద్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషిచేసి వాటి తగ్గింపులో ముందుండాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, చిన్నపిల్లల వైద్య నిపుణులు రవికుమార్, ప్రభుత్వ గైనకాలజిస్ట్ ఇందిరా ప్రియదర్శిని, రెడ్ సంస్థ ప్రతినిధి అనిత, పెథాలజీ ప్రొఫెసర్ పూర్ణచంద్రశేఖర్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జయలక్ష్మి, నాగ శశిభూషణ్ రెడ్డి, విష్ణుమూర్తి, సురేందర్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు, డిపిహెచ్ఎన్ఓ ప్రమీల దేవి, లీగల్ కన్సల్టెంట్ సంధ్యారాణి డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, స్టాటిస్టికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్, డెమో సిబ్బంది వేణుగోపాల్, ఆషా రాణి, , వెంకటేశ్వరరావు,కిరణ్, , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణే లక్ష్యం

- చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించం
- మెగా కార్డెన్ సెర్చ్ లో డీఎస్పీ రవిబాబు
-సక్రమ రికార్డులు లేని 22 వాహనాలు స్వాధీనం






**రాయదుర్గం, మేజర్ న్యూస్:** " ఆపరేషన్ వజ్రహార్" లో భాగంగా, మాదక ద్రవ్యాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో పట్టణంలోని కోతిగుట్ట, చంద్రబాబు నాయుడు కాలనీల్లో శనివారం "మెగా కార్డెన్ సెర్చ్" నిర్వహించినట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. ఆపరేషన్లో ప్రతి ఇంటిని సోదా చేశామని, రికార్డులు సక్రమంగా లేని 20 ద్విచక్రవాహనాలను, 2 ఆటోలు మొత్తం 22 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన స్థానిక ప్రజలు మరియు పాత నిందితుల సమావేశంలో డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం సబ్ డివిజన్ లో శాంతి, భద్రతలను పటిష్టం చేయడం కోసం ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, దొంగతనాలు, రౌడీ కార్యకలాపాలు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాల జోలికి వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని పాత కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని హెచ్చరించారు. పాత పంథాను కొనసాగిస్తే షీట్లు ఓపెన్ చేసి, ప్రత్యేక నిఘా పెట్టి గట్టిగా చర్యలు తీసుకోబడతాయన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీసులు మరియు ప్రజలతో "ఆపరేషన్ వజ్రహార్" ప్రతిజ్ఞ చేయించారు. తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం చేసినట్లు తెలిస్తే ఏపీ ఈగిల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వెంకటరమణ, గణేష్, ఎస్ఐ లు ప్రసాద్, సురేష్ తో పాటు 50 మంది పోలీసులు పాల్గొన్నారు.

## మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన ఖాద్రీశుడు

▸▸ మొదటి పేజీ తరువాయి





**ప్రత్యేక అలంకరణలో భక్తులకు స్వామివారు కనువిందు చేశారు.** ఉత్సవ కార్యక్రమానికి పట్టణానికి చెందిన కోట వాసుదేవ గుప్తా సన్స్ రాధాకృష్ణ, రవి శంకర్, వెంకటేశ్వర్లు, నిరంజన్ లు ఉదయదారులుగా వ్యవహరించారు. దేవ దానవుల పాలసముద్రాన్ని చిలకగా వచ్చే అమృతాన్ని సాక్షాత్తు... శ్రీ మహావిష్ణువు మోహినీ అవతారమెత్తి దేవతలకు మాత్రమే పంచడంలో విజయం సాధించినట్లు పురాణ కథనం. దుష్ట స్వభావం కలిగిన ప్రజానీకానికి జీవితంలో సుఖ, శాంతుల కరువుతాయని, సద్బుద్ధి కలిగి ఉంటే అమృత ఫలం దక్కుతుందని సందేశాన్నిచ్చేలా శనివారం రాత్రి మోహిని రూపంలో దర్శనమిచ్చిన శ్రీమహావిష్ణువు అదే రూపంలో దర్శనమిస్తుండడంతో తొలగించేందుకు అశేషంగా భక్తులు తరలివచ్చారు. ఆలయం ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, తిరుమాడ వీధులు కిక్కిరిసిపోయాయి. అలాగే స్వామివారి పల్లకి వెనుకవైపున వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి పెద్ద ఎత్తున జడలు కట్టడం జరిగింది. మోహిని అలంకరణలో ఉన్న స్వామివారిని చూసి ముగ్ధులయ్యారు. కాగా స్వామివారు కదిరి పట్టణం అంతా రాత్రంతా ఊరేగుతూ.. ఆదివారం సాయంత్రానికి తిరిగి ఆలయానికి చేరుకుంటారని ఆలయ ప్రధాన అర్చకులు నరసింహా చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ, పట్టణ ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు. అశేషంగా తరలివచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, కదిరి రూరల్ నాగేంద్ర, కదిరి ఆఫ్ గ్రేడ్ సిఐ నిరంజన్ రెడ్డి, కదిరి సబ్ డివిజన్ లోని పలువురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.





# పెరవలిలో సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

## నాయనపల్లి క్రాస్ వద్ద పీఎం సూర్య ఘర్ పథకం, లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించిన కలెక్టర్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల పరిధిలోని పెరవలి గ్రామంలో పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేస్తున్న 4 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మరియు మెఘా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో సమావేశమై



జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్ ప్రాజెక్ట్ పనులు వేగంగా చేపట్టాలని, జిల్లాలోని 20 సబ్‌స్టేషన్లలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.అనంతరం నాయనపల్లి క్రాస్ వద్ద పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధిదారుల ఇళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పథకం ద్వారా వినియోగదారులకు మరియు ప్రభుత్వానికి కలిగే ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని మరియు మరింత మందిని ఈ పథకానికి ప్రోత్సహించాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతపురం జిల్లాలోని 20 సబ్‌స్టేషన్లలో జరుగుతున్న పనులను ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి,ఏపీఎస్పీడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఈఈ జె.వి.రమేష్, డీఈ రఘు,సర్పంచ్ ఉప్పర రాజు,టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీవారి ప్రజా గరుడ సేవ



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ఆదివారం రాత్రి (నేడు) స్వామివారు ప్రజా గరుడ సేవ ఉత్సవంలో తిరు వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం తీరువీధుల్లో మంటపోత్సవం మంట నిర్వహిస్తారు. ప్రత్యేక పూలతో స్వామివారిని విశేషంగా అలంకరణ చేస్తారు.. ఆపై శ్రీవారు ప్రజా గరుడ ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి బ్రహ్మరథోత్స రెండు రోజుల్లో రానున్నది.. స్వామివారి దర్శనం కోసం భక్తులు విశేషంగా తరలి రానున్నారు.

# విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నతంగా ఎదుగుతారు




### ఇన్నోవేషన్ అవార్డుల ప్రదానోత్సవం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైన్స్ ఇన్నోవేషన్ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఇన్నోవేషన్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, హనకనహాల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్, సైన్సు ఉపాధ్యాయులు మేడాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రాథమిక విద్య దశ నుంచే ప్రోత్సహించడం వలన ఉన్నతంగా ఎదుగుతారన్నారు. ముఖ్యంగా ఇలాంటి సైన్స్ ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థుల్లో మేధోశక్తి పెరుగుతుందన్నారు. దానికి తోడు సైన్స్ ఇనోవేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో వారికి ప్రోత్సాహక అవార్డులను అందజేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ స్థాయిలో విద్యార్థులకు సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నారన్నారు. కేవలం విద్యయే కాకుండా ఇలాంటి మేధో శక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల లో ఇలాంటి విద్యార్థుల కోసం విద్యాపరమైన కార్యక్రమాలు చేసేటప్పుడు సహకారం అందించాలన్నారు. అనంతరం సైన్స్ ఇన్నోవేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక అవార్డులను అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, హెచ్ఎం వేణుగోపాల్, సైన్స్ ఉపాధ్యాయులు మేడా ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ, భారతి, నాగవేణి, ఎర్రిస్వామి మమత, నవీనబాయి, మాలశ్రీ, శిరీష, అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ప్రత్యేక పూజలు



**నల్లచెరువు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయశుద్ధి, అలంకరణ, అభిషేకాలు,అర్చనలు, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, దూప, దీప నైవేద్యం సమర్పించి భక్తాదు లకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం శ్రీ రామ నామస్మరణతో మార్మోగడం జరిగింది. మండల కేంద్రంలోని గీతా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే అమిలినేని

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను విజయవంతం చేయండి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 09.00గంటలకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులతో ఉచిత వైద్య శిబిరాన్నిఏర్పాటు చేసి ఉన్నారు..కావున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకొంటూన్నాము..అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొంటారు.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి

### -ఎంపీడీవో విజయలక్ష్మి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీలో ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని ఎంపీడీవో విజయలక్ష్మి ప్రజలకు సూచించారు . మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటి పన్నుల వసూళ్లను శనివారం ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని పంచాయతీలో మౌలిక వసతులు , పంచాయతీ కార్మికుల జీతభత్యాలు ముడిపడి ఉన్నాయని అన్నారు . గ్రామ పంచాయతీల అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ వార్షిక ఇంటి పనులను తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శమంతకమణి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# పెన్నహోబిలంలో తూతూ మంత్రంగా భజంత్రీల విధులు

## పట్టించుకోని దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు.





**ఉరవకొండ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పెన్నాహోబిలం దేవస్థానంలో లక్ష్మీ నరసింహ స్వామి నిత్య పూజల్లో భజంత్రీలు విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీవారికి నైవేద్యం సమర్పించే సమయంలో సన్నాయి మేళం ఒక్కరే వాయించడంతో అక్కడున్న భక్తులు అవక్కయ్యారు. శృతి వాయించే చిన్న రెడ్డప్ప చివరి నిమిషంలో వచ్చి డోలుతో మమ అనిపించడంతో ఆలయంలోని భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ప్రసిద్ధ పెన్నహోబిలం దేవస్థానంలో స్వామికి భజంత్రీలు కరువైతే ఎలాగని మండిపడ్డారు. స్వామికి నిత్య కైంకర్యాలు సక్రమంగా జరగకపోతే అపచారమని, భజంత్రీలపై దేవాలయ కార్యనిర్వాహణాధికారికి కనీస పర్యవేక్షణ లేకుంటే ఎలాగని మీడియా ముందే ప్రశ్నించారు. గతంలో దేవాలయంలో అద్దె గదుల నిర్వహణ, ఆలయ హుండీ లెక్కింపుల్లో పెద్ద ఎత్తున అవకతవకులు జరిగినట్లు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయని, ఇప్పటికైనా దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు పెన్నహోబిలం దేవస్థానంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని భక్తులు కోరుతున్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము. అన్న ప్రసాద్ సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకాలు, చేయించుకుని మొక్కుబడులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, వదంతులు వ్యాప్తి చేస్తే క్రిమినల్ కేసులు చేపడతాం

### సకాలంలో పన్నులు చెల్లించి..
## అభివృద్ధిలో భాగస్వాములు కండి
### – డి ఎల్ పి ఓ విజయ్ కుమార్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ ఇంటి పన్నును చెల్లించి.. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిఎల్ పిఓ విజయ్ కుమార్ సూచించారు. రుద్రంపేట పంచాయతీలో ఇంటి పన్నుల సేకరణ పంచాయతీ అభివృద్ధి అధికారి యూ. హిదయతుల్లా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శనివారం ఇళ్లకు, వ్యాపార దుకాణాల వద్దకు వెళ్లి పన్నుల వసూలు కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా డిఎల్పిఓ విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ మార్చి 15 లోపు ప్రతి ఒక్కరూ ఇంటి, వ్యాపార దుకాణాల దారులు, తప్పనిసరిగా పన్నులను చెల్లించాలని తెలియజేశారు. పన్నుల చెల్లింపుతోనే.. గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసుకోవడం సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తాండా గ్రామంలో ఉద్రిక్త వాతావరణం
### – పరిస్థితిని సమీక్షించిన సీఐ కౌలుట్లయ్య



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల పరిధిలోని నాగులగుడ్డం తాండా గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గతకొద్ది రోజుల క్రితం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సీసీ రోడ్ల నిర్మాణ విషయంలో టిడిపి పార్టీకి చెందిన వారు రెండు వర్గాలుగా వాడిపోయి పనులు మేము చేయాలంటే మేము చేయాలని ఘర్షణ పడటం జరిగింది. ఈ ఘర్షణలో జనసేన టిడిపికి చెందిన ఓవర్గం పై మరో టిడిపి వర్గం నాయకులు దాడి చేయగా కొంతమంది గాయపడటం జరిగింది. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించుకుంటున్నారు. ఇటువంటి తరుణంలో గాయపడిన వారి బంధువులు ఒక వర్గం వారు మరొక వర్గంనకు చెందిన వారి ఇంటిపైకి వెళ్లి దాడి చేయడానికి ప్రయత్నించి ఇంటిలోని సామాగ్రిని ధ్వసం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న శింగనమల సీఐ కౌలుట్లయ్య తాండా గ్రామానికి వెళ్ళి పరిస్థితిని సమీక్షించడం జరిగింది. గ్రామంలో అల్లర్లకు,ఘర్షణలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశారు.



### పసలూరు గ్రామంలో ఆర్డీఎస్ఎస్ పనులను పరిశీలించిన
## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలంలోని పసలూరు గ్రామంలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పథకం పనులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. శనివారం పసలూరులో జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా వారికి కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు (పోల్స్ ) మరియు డిటిఆర్ లను ఏర్పాటు చేసే సమయంలో ఏపీఎస్పీడిసిఎల్ అధికారులకు సహకరించాలని గ్రామస్థులకు సూచించారు. అదేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా వినియోగదారులకు కలిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించారు. శిర్డీసాయి ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య తేదీకి అనుగుణంగా మిగిలిన పనులను పూర్తి చేయడానికి అదనంగా కనీసం 90 బృందాలను (బ్యాచెస్ ) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.వి.రమేష్ మరియు శ్రీకాంత్ రెడ్డి, ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో అంగన్ వాడి కేంద్రంను, ప్రైమరీ స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రంలో వయసుకు తగ్గ ఎత్తు, బరువు పిల్లలు ఉన్నారా లేదా అని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నారా అంటూ ఆరా తీశారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మంచి బోధన అందజేయాలన్నారు.

## అన్నదాన సత్రం కోసం రూ.1,10,116 అందించిన బూసెట్టి ఫ్యామిలీ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన సత్రం నిర్మాణం కొరకు బూసెట్టి ఫ్యామిలీ రూ. 1,10,116లు శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి తిమ్మప్ప. శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు అన్నదానం చేయడానికి విశాలమైన మందిరం అవసరం ఉన్నందున భూశెట్టి విజయ్ కుమార్ రాజు శేషాచలం గుప్తా వీరి జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు పద్మావతి ఉషారాణి, యోగేశ్వర ప్రసాద్ కావ్య, యోగేశ్వరి వర్లిత్, వాసుదేవ్, మృదుల మంజరి, దర్శిక్ వీరి కుటుంబ ఆలయ సభ్యులకు ఈ నగదును అందించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, గురుస్వామి, తిమ్మప్ప, అన్నదాన కమిటీ ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఉపాధ్యాయునికి సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** లీప్ యాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ క్రికెట్ టోర్నమెంట్లో సత్యసాయి జిల్లా జట్టు విజయం సాధించడంలో కీలక భూమిక పోషించిన ఏపిటిఎఫ్ ధర్మవరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి అంజి నాయక్ ను ఏపిటిఎఫ్ ధర్మవరం జోన్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు పోటీ పడగా మన సత్యసాయి జిల్లా జట్టు ఈ టోర్నమెంట్లో విజేతగా నిలవడంలో అంజి నాయక్ తన బ్యాటింగ్, బౌలింగ్ తో కీలక పాత్ర పోషించారని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్ర, ఉపాధ్యక్షులు సానే రవీందర్ రెడ్డి, బలరాముడు, జిల్లా సెక్రెటరీ శ్రీనివాసులు రాష్ట్ర కౌన్సిలర్ వాసు కుమార్ శంకర్ నారాయణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు నాగప్ప, శ్రీనివాసులు, బయన్న, ఈశ్వరయ్య, శివానంద, కళావతి, శేషమ్మ, నలజాల గోపి, వెంకటేశు, చెన్నుడు, పిట్ట రవి, చంద్రశేఖర్, బాలకాదిరప్ప, సుదర్శన, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, పెద్ద ఓబులేష్, వెంకటరమణా, వినోద్ కుమార్, వెంకటరంగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొని అంజి నాయక్ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

### ఘనంగా
## అంతర్జాతీయ మహిళా దినోత్సవం
### – సిడిపిఓ జయంతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంటలో గల ఐసిడిఎస్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు సిడిపిఓ జయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రగుంట వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం చేసి ప్రజలకు అవగాహన సదస్సును, మహిళా దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జయంతి మాట్లాడుతూ నేడు సమాజంలో అన్ని రంగాలలో పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాలలో ముందంజలో ఉంటూ మంచి గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. అటు కుటుంబాన్ని, ఇటు విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ మంచి గుర్తింపును పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి ఐసిడిఎస్ కార్యాలయంలో అవగాహన సదస్సును 240 మంది అంగన్వాడీ టీచర్లకు మహిళ హక్కులు, వాటి బాధ్యతలు, మహిళలపై జరుగుతున్న అరాచకాలు వాటిని ఎదుర్కొనే విధానంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని పాల్గొన్నారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఉంటూ సేవలు చేస్తూ కుటుంబంలోనూ, వృత్తి రీత్యా ఉద్యోగంలో కూడా రాణిస్తున్న రాణి సుందరం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కోర్టులో మహిళా చట్టాలు ఉన్నాయని వాటిని ప్రతి మహిళ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం కూడా అనేక రకాల చట్టాలను కల్పించిందని, వాటిని సద్వినియోగం చేసుకున్నప్పుడే మహిళలకు పూర్తి రక్షణ ఉద్యోగ భద్రత కలుగుతుందని తెలిపారు. తల్లి మొదటి గురువు అని, క్రమశిక్షణతో పిల్లలను ఆడ, మగ అని తేడా లేకుండా పెంచాలని సమానంగా చూసుకోవాలని తెలిపారు. అనంతరం సిడిపిఓ తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు జడ్జి నందిని ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 8 మంది అంగన్వాడీ సూపర్వైజర్స్ తోపాటు 230 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు శనివారం జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీవిద్య మహిళా సంఘం లీడర్ మంగళ లక్ష్మీదేవి, సంఘం సభ్యులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ జయశంకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు కీలక భూమిక వహిస్తున్నారని, వివిధ రంగాలలో రాణిస్తున్నారని, అందులో భాగంగా తమ వంతుగా మహిళలకు, పొదుపు సంఘాల మహిళలకు వివిధ పథకాలను అందిస్తూ సకాలంలో రుణాలను మంజూరు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నామని, నేడు తమ బ్యాంకు నందు మహిళా దినోత్సవమును, మహిళా సంఘం నాయకులు సభ్యుల ఆధ్వర్యంలో జరుపుకోవడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల సంఘం సభ్యులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ కార్యాలయం వెనుక సూపర్ మార్కెట్‌లో దొంగతనం




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలో డీఎస్పీ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న మెట్రో సూపర్ మార్కెట్‌లో అర్ధరాత్రి సమయంలో దొంగతనం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో సూపర్ మార్కెట్‌లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారని దుకాణ యజమానులు తెలిపారు. దుకాణంలో సుమారు 25 వేలు రూపాయలు దొంగలు తీసుకెళ్లారు అని యజమాని పోలీస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. పట్టణ సి ఐ హరినాథ్ ఘటన స్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

## కారు డ్రైవ్ చేసిన మైనర్ బాలుడు కాంపౌండ్ వాల్‌కు "ఢీ"

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ లోని దొడగట్ట రోడ్డు లో శుక్రవారం రాత్రి పొద్దుపోయాక సుమారు ఒకటిన్నర గంట సమయంలో పెను ప్రమాదం జరిగింది. నిఖిల్ అనే మైనర్ బాలుడు అతివేగంతో కారు డ్రైవ్ చేస్తూ రోడ్డు పక్కన ఉన్న రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ డిడి సత్యనారాయణ ఇంటి కాంపౌండ్ వాల్ ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు



నుజ్జైంది,అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇంటి కాంపౌండ్ లోపలి భాగంలో మూడు ద్విచక్ర వాహనాలు ఉండడంతో వాటిపై కాంపౌండ్ వాల్ కు ఉన్న సిమెంట్ దిమ్మెలు పడి దెబ్బతిన్నాయి. మైనర్ బాలుడు జ్ఞానభారతి పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు తెలిసింది. కారులో ఒక్కడే ఉంటూ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి గురయ్యాడు. కారు నడిపిన విద్యార్థిని పట్టుకొన్న స్థానికులు పట్టణ పోలీసులకు అప్పగించారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తమకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని ఇంటి యజమాని సత్యనారాయణ కోరుతున్నారు.బాలుని తల్లిదండ్రులు జరిగిన నష్టాన్ని ఇవ్వడానికి ఒప్పుకోన్నట్లు, పట్టణ సీఐ హరినాథ్ తెలియజేశారు.

## 9న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** హైదరాబాద్ ఇండో అమెరికన్ బసవతారకం స్మారక క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక సీతారామంజినేయ కళ్యాణ మండపంలో 9వ తేదీ (సోమవారం) కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రజల సౌకర్యం కోసం కాలవ ఫౌండేషన్ సహకారంతో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో కేన్సర్ లక్షణాలు ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండండి

### దోమల నివారణ, జ్వరాలపైన అవగాహన

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రోజు రోజుకు ఎండలు తీవ్రతరం అవుతున్నాయి. మండే ఎండల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ సూచించారు. మండలంలోని రాయంపల్లి గ్రామంలో శనివారం వడదెబ్బ, దోమల నివారణ, జ్వరాలపై ఆయన అవగాహన కల్పించారు. వడదెబ్బ వల్ల మెదడు, గుండె, కిడ్నీ, కాలేయంపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఎక్కువ సేపు ఎండలో ఉండడం, తగినంత నీరు తాగకపోవడం వల్ల వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా పొలం పనులు చేసే రైతులు, నిర్మాణ కార్మికులు, చిన్నపిల్లలు, వృద్ధులు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. వడదెబ్బ తగిలినట్లు తెలిస్తే వెంటనే నీడ ప్రాంతానికి తరలించి , చల్లని నీటిని ఇవ్వాలని, అవసరం అయితే ఆసుపత్రికి తరలించాలన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు ఎండలో తిరగకూడదన్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలని ఆయన సూచించారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి జ్వరాలు వ్యాప్తి చెందుతాయన్నారు. కావున ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పూలకుండీలు, బిందెలు, పాత టైర్లు తదితర వాటిల్లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ప్రతి వారంలో ఒకరోజు డ్రై డే పాటించాలని, రోజుల తరబడి నిల్వ ఉంచిన నీటిని పారబోయాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం దోమల నివారణ కోసం గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాల్లోను, మురుగు ఉన్న చోట పిచికారి చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, రవిరాజు, ఏఎన్ఎం వినోద్ కుమారి, ఎంఎల్ హెచ్ పీ కవిత, అంగన్ వాడీ వర్కర్ సుజాత, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, చంద్రకళ, సురేఖ పాల్గొన్నారు.



## నిరుపయోగంగా నూతన తహశీల్దార్ కార్యాలయం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సుమారు రూ. 50 లక్షల ప్రజాధనంతో 8 సంవత్సరాల క్రితం నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం భవనం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో రెవెన్యూ అధికారులు, మండల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి నిత్యం వందలాది మంది రైతులు ప్రజలు తమ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తరలి రావడం జరుగుతుంది. గతంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో తగినంత మేర గదులు సౌకర్యాలు లేకపోవడం తో అధికారులు సమస్యల పరిష్కారం కొరకు వచ్చే అర్జీ దారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం, సౌకర్యాలు లేక అధికారులు ఉద్యోగులు విధులు నిర్వహించలేక పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి, అప్పటి ప్రభుత్వం సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో విశాలమైన అన్ని వసతులు కలిగిన నూతన తాసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి అనుమతులు, నిధులు మంజూరు చేయడం జరిగింది. పట్టణ శివారులో 2017లో నూతన తాసిల్దార్ కార్యాల నిర్మాణానికి పనులు చేపట్టడం జరిగింది. నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో భవనం నిరుపయోగంగా దిష్టిబొమ్మల నిలిచి పోయింది, అలనా పాలనా



లేకపోవడంతో అసంపూర్ణంగా ఉన్న కార్యాలయంలో ముళ్ల కంపలతో భవనం శిథిలావస్థకు చేరింది. రెవెన్యూ అధికారులు విధి నిర్వహణకు, ప్రజల సౌకర్యార్థం తక్షణమే అర్ధాంతరంగా ఆగిపోయిన భవన నిర్మాణాన్ని చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయం రెవెన్యూ అధికారులు దృష్టికి తీయగా తాసిల్దార్ కార్యాలయం నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపో యిందని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు.

## కంపు కొడుతున్న కోనాపురం

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోనాపురం గ్రామంలోని ప్రధాన రహదారి పాదాచారులకు మరియు చిన్న పిల్లలకు ఇబ్బందికరంగా డ్రైనేజీ ప్రధాన రహదారిపై పొరుతుండడంతో రహదారి దాటడానికి పాదాచారులు టు వీలర్ వాహనదారులు మరియు చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని మురుగునీరు అంతా ప్రధాన రహదారిపై పొంగి పొరలుతూ వ్యాధులకు మరియు విష జ్వరాలకు కారణమవుతూ గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది దీనిపై ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంప్రదించగా త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.



## జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో విజ్ఞాన భారతి విద్యార్థుల ప్రభంజనం

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** స్థానిక విజ్ఞాన భారతి విద్యాలయం విద్యార్థులు జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచారు. "ఆ×ఆ" ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22, 2026న నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ పోటీ పరీక్షల ఫలితాల్లో ఈ విజయం నమోదైంది.




**విజేతల వివరాలు:** ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థి సాత్విక్ జాతీయ స్థాయిలో 5వ ర్యాంకు సాధించి సత్తా చాటగా, మోహన బాయి రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంకు, మరియు శివ శ్రీక్షిత్ రాష్ట్ర స్థాయిలో 15వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. వీరితో పాటు మరో 25 మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.

**ఘనంగా సన్మానం:** ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ శనివారం పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా AIRA గ్రూప్ ఫౌండర్ షేక్ మాలిక్ బాషా మరియు విజ్ఞాన భారతి విద్యాలయం యాజమాన్యం సంయుక్తంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ మాలిక్ బాషా మాట్లాడుతూ.. అబాకస్ వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగడమే కాకుండా గణితంపై పట్టు లభిస్తుందని కొనియాడారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## పాత తహశీల్దార్ కార్యాలయానికి మరమ్మతులు చేయరూ..

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలో మండల మేజిస్ట్రేట్ అధికారుల భవనాలు శిథిలావస్థ కు చేరుకున్నాయి. ఈ భవనాలు సుమారు నాలుగు సంవత్సరాల పైబడి పాలన లేక దుర్భ రంగా భవనం తయారైంది. వర్షాలు రావడంతోపై కప్పు నుంచి వర్షపు నీరు ఉబికి ప్రతిరోజు పై కప్పుకు ఉన్న సిమెంటు పెచ్చులు ఊడి సిబ్బంది మీద పడడంతో పాటు రికార్డులు గదులలో వర్షపు నీటి నిల్వ ఉండడంతో రికార్డుల సైతం తడిసిపోయి పనికి రాకుండా పరిస్థితులు ఉండడం చేత అప్పట్లో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి తహసిల్దార్ కార్యాలయాన్ని ఎస్సీ హాస్టల్ భవనంలోకి నిర్వహించడానికి ఉన్నతాధికారులకు నివేదికల పంపారు. ఆపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుటాలపల్లి, కొండ్రువారిపల్లి ప్రధాన రహదారిలో ఉన్న హాస్టల్ భవనంలోకి రెవెన్యూ కార్యాలయాన్ని మార్చడం



జరిగింది. దీంతో రెవెన్యూ కార్యాల యానికి వెళ్లాలంటే పాత కార్యాలయం నుంచి సుమారు కిలోమీటర్ దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యాలయానికి వివిధ రకాల పనులు పై వెళ్లాలంటే వృద్ధులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పాత తహసిల్దార్ కార్యాలయ పైకప్పు తొలగించి తిరిగి పునర్ నిర్మిస్తే ప్రజలకు ఎంతో గాను ఉపయోగపడుతుందని మండల ప్రజల పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ కార్యాలయం వద్దకు అధికారులు ప్రజలు రాకపోకలకు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలు స్పందించి పూర్వాపు తహసిల్దార్ కార్యా లయానికి మరమ్మ తులకు నిధులు మంజూరు చేసి ప్రజలకు ఉపయోగ పడడానికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ లేక రోగుల ఉక్కిరి బిక్కిరి?

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖలో సూపర్ స్పెషాలిటీలో దౌర్భాగ్యం

అమాయకులైన రోగుల ప్రాణాలతో చెలగాటం

పట్టించుకోని అధికార యంత్రాంగం

సంబరాలతో అస్తవ్యస్తమైన వ్యవహారం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉదయం 6:00 నుంచి 9 :45 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో రోగులు ఉక్కిరిబిక్కిరిగా మారారు. అధికార నిర్లక్ష్యం సిబ్బంది అలసత్వం నేపథ్యంలో దాని ఫలితాన్ని రోగులు పడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో నెలకొంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో గుండె సంబంధిత రోగులు చికిత్సలు పొందుతున్న కనీస ఇంగిత జ్ఞానాన్ని మరిచి అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో రోగులు అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన అధికార యంత్రాంగం కనీసం ఆ వైపుకు కూడా కన్నెత్తి చూడకపోవడం అత్యంత దౌర్భాగ్యమైన వ్యవహారం అంటూ సామాజిక మాధ్యమాలలో సైతం వారి తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని నేటిజెన్లు వ్యవహరించారు.

**కదిలిన యంత్రాంగం :** వివిధ సామాజిక మాధ్యమాలలో వెల్లువెత్తిన వ్యతిరేకత నేపథ్యంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా ఉద్యోగులను ఒకరిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి మరొకరిని ప్రభుత్వం మెడికల్ కళాశాలకు వెంటనే బజాలాయిస్తూ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ జారీ చేశారు. దీంతో ఇప్పుడైనా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధివిధానాలు మారుతాయా అనేది ప్రశ్నార్థకంగా మారింది.



### పట్టించుకోని ఆసుపత్రి విద్యుత్ సిబ్బంది

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి ముగ్గురు విద్యుత్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వారిలో ఒకరు సెలవు పై వెళ్లగా మిగతా ఇద్దరికీ ఎలాంటి విద్యుత్కు సంబంధించిన అవగాహన లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. వారిని నియామకాలలో ఎలా వారిని నియమించారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు సర్వజన ఆసుపత్రికి సంబంధించి నియామకాలలో జరిగిన గందరగోళం అర్హత లేని వారిని ఎంపిక చేసుకోవడం వంటి వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్న నేపథ్యంలో అమాయకులైన ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ చోద్యం చూస్తున్నారు అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు ఎలాంటి సంబంధం లేదని ఒక సిబ్బంది ఆమెకు కనీసం రోస్టర్ కూడా కేటాయించకుండా కేవలం ఆసుపత్రి ప్రాంగణంలో వాచ్మెన్ డ్యూటీ చేస్తూ ఆమెకు ప్రతినెలా జీతాన్ని చెల్లిస్తున్నారు. మరో విద్యుత్ సిబ్బంది అక్కడ ఇన్చార్జి కాకపోయినా ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న సదరు అధికారానికి సపర్యలు చేసుకుంటూ తన విధులను పూర్తిగా గాలికి వదిలేసింది. దీంతో ఆమె అమ్మవారి భక్తురాలిగా వ్యవహరిస్తోంది. దీంతో ఇతర సిబ్బందిపై కూడా ఆమె తన పెత్తనం చెలాయిస్తోందని విమర్శలు ఉన్నాయి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను అడ్డుకున్న స్థానికులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శనివారం స్థానిక పాత ఊరు రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సర్వే చేపట్టిన అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. స్థానిక పాత ఊరు రైల్వే గేట్ వద్ద నూతనంగా నిర్మించతలపెట్టిన రైల్వే అండర్ బ్రిడ్జ కారణంగా భవిష్యత్తులో ఈ దారిగుండా ప్రజలు, స్థానికులు, భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రస్తుతం గుడ్డం పల్లి తండా సమీపాన నిర్మాణంలో ఉన్న జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన సామాగ్రి తరలించే టిప్పర్లు భారీ వాహనాలు రాకపోకలు నిలిచిపోతాయని, జిల్లేడు బండ ప్రాజెక్టు వద్దకు వెళ్లే వాహనాలు ప్రయాసలు కోర్చి చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. సమీపంలోని నిరుపేదలు నివాసాలను కోల్పోయే ప్రమాదం నెలకొందని, అలాగే బ్రిడ్జికి అత్యంత సమీపాన చెరువు ఉన్నందున పెద్ద ఎత్తున నీరు చేరే ప్రమాదం ఉందని స్థానికులు అధికారులు తెలియజేశారు. ప్రజలు, వాహనాల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా, భవిష్యత్ అవసరాలు తీరేలా అండర్ బ్రిడ్జి నిర్మాణం స్థానంలో ఫ్లైఓవర్ నిర్మించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలిగేలా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన సామూహికంగా పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాలను జాతీయ రహదారి డి ఈ .గిడ్డయ్యకు ఫోన్ ద్వారా వివరించారు. ఈ రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు, భారీ లారీలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఈ రహదారి గుండా జిల్లా కేంద్రానికి, బెంగళూరు నగరానికి చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రయాణించే వారు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. స్థానికులు, ప్రయాణికులు, వాహన దారుల ఇబ్బందులు గుర్తించి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రత్యామ్నాయంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అధికారులను వారు కోరారు. ప్రజల ఇబ్బందులను గుర్తించకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన పనులు జరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ఉన్నతాధికార దృష్టికి తీసుకుని వెళ్తామని సంబంధిత అధికారులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రమేష్ బాబు, కరణం ప్రభాకర్, సోమల ప్రకాష్, సూర్య నారాయణ, కోట్ల భాబి, నాగిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

## విద్యార్థులకు అవగాహన ప్రదర్శన

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా స్థానిక శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ప్రదర్శన శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం అగ్నిమాపక శాఖ ఎస్ఎఫ్ఓ ఎల్. వసంత నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్నిమాపక శాఖ నిర్వహించిన ఈ ప్రదర్శన సామాన్య ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు భయపడకుండా ఎలా ఎదుర్కోవాలో ముందస్తు అవగాహన అవసరమని వివరించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణకు సంబంధించిన పలు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సునీత సంగప్ప, అకాడమిక్ డైరెక్టర్లు నరసింహా చారి, మహబూబ్ జాన్, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# శ్రీవారి బ్రహ్మోరథోత్సవ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ఈ నెల 10న రథోత్సవ సందర్భంగా పటిష్టమైన భద్రత

జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 10న నిర్వహించనున్న బ్రహ్మ రథోత్సవానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లను శనివారం శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ స్వయంగా పరిశీలించారు. స్వామి వారి ఆలయ పరిసర ప్రాంతాలు, తిరు మాడ వీధులు, ప్రధాన కూడళ్లను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సందర్శించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ డిఎస్పి శివ నారాయణ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు, అధికారులతో కలిసి రథోత్సవానికి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ రథోత్స వ కార్యక్రమానికి రాష్ట్రంతో పాటు , కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు.రథోత్సవం జరిగే మార్గమంతా ఎక్కడ ఇటు వంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జనసందోహాన్ని నియంత్రించడంతో పాటు, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తాగునీటి తో పాటు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంతంలో సీసీ కెమెరా ల పర్యవేక్షణ, డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు సురక్షితంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు.భక్తులు కూడా పోలీసులకు సహకరించి నియమ నిబంధనలు పాటిస్తూ స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ తో పాటు, డి.ఎస్.పి శివ నారాయణ స్వామి , ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాస రెడ్డి, సిఐలు డివి నారాయణ రెడ్డి, నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, సంబంధిత పోలీస్ అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేద మహిళ వివాహానికి సరుకులు అందజేత

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ముదిగల్లు గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ప్రమీద అనే అమ్మాయికు తల్లి తండ్రులు చనిపోవడంతో అనాదగా ఉన్న ఆ అమ్మాయి కి పెళ్లి కుదిరింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్నకు తెలిపారు. దాంతో తన వంతు సహాయంగా వివాహానికి కిరాణ సరుకులు అందచేసి మానవతా దృక్పథంతో తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. జయన్న మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా గుంతకల్లు పట్టణంలో అనేకమంది పేద మధ్యతరగతి విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ వాళ్ళ ను స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూనే ఈ విధంగా తన వంతు సహాయంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. దీనికి తన వంతు సహాయంగా రామలింగ కూడా సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండోరోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా రాయదుర్గం మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుద్య ఇంజనీరింగ్ కార్మికులు పురపాలక సంఘం ముందు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు శనివారం రెండోరోజు కూడా కొనసాగాయి. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన రిలేనిరాహార దీక్షలకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి తక్షణమే ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, మున్సిపల్ కార్మికులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని , ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ రిలేనిరాహార దీక్షలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి , పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి రాము, కోశాధికారి తిప్పేరుద్ర, మరియు నాయకులు తిప్పే స్వామి, మల్లేష్, వన్నూరమ్మ, ఆదిలక్ష్మి, లావణ్య, సహనాభి, శివమ్మ,తదితరులు పాల్గొన్నారు.




# ఎం ఆర్ సి సెంటర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

## మహిళా సిబ్బందికి సన్మానించిన మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్

**కూడేరు మేజర్ న్యూస్ :** కుడేరు మండలం యం ఆర్ సి లో మండల విద్యాశాఖ అధికారి యస్. మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంఇఒ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించాలని కొనియాడారు. మరియు మహిళలు నూరు శాతం అక్షరాస్యత సాధించాలి అని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా సమాన హక్కులు కల్పించాలని తెలిపారు.ఈ సందర్భంగా యం ఆర్ సి లో పని చేస్తున్న యం ఐయస్ కో ఆర్డినేటర్ అదంభి,సి ఆర్ పి ఆదిలక్ష్మి లను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి , ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ఉపాధ్యాయులు రామ్ భూపాల్ రెడ్డి, ఆదిలక్ష్మి, వసంత, యంఆర్ సి సిబ్బంది ఆంజనేయులు, రమణ, కుంటేన్న తదితరులు పాల్గొన్నారు.




# మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం




**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశము నిర్వహించడమైనది ఈ సమావేశానికి ఎంపీడీవో కేశవరెడ్డి ఎంపీపీ రాధమ్మ జడ్పిటిసి భూతరాజు సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప వైస్ ఎంపీపీ రత్నమ్మ డిప్యూటీ తహసిల్దార్ రామ్ గోపాల్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు ముఖ్యంగా సాధారణ సర్వసభ్య సమావేశంలో చర్చిస్తూ ఎండాకాలంలో త్రాగునీరు సమస్య రాకుండా పరిష్కరించాలి దానికి తగిన చర్యలు తీసుకోవాలి గ్రామాల్లో త్రాగునీరు కోసం విద్యుత్ సమస్యల పై గ్రామాల లో తాగునీటి బోర్లు కు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కోసం 12500 రూపాయలు డిడి తీస్తే ట్రాన్స్ఫార్మర్ అందిస్తామని విద్యుత్ ఏఈ విశ్వనాథం సర్పంచ్ లకు మరియు పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.

# గుడిబండ మండలం వైఎస్ఆర్సిపి నాయకులు

## స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా నియమితులైన వై సి గోవర్ధన్ రెడ్డికి సత్కారం

**గుడిబండ మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా నియమితులైన వై సి గోవర్ధన్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచ్ కర్ణాకర్ గౌడ్ మందలపల్లి అశ్వత్ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మాజీ డీలర్ అధ్యక్షులు నాగరాజు రంగధామప్ప తిమ్మన్న ఎస్ ఎస్ గుండ్లు రాజన్న సన్న హనుమంతు రంగనాథ్ రంగప్ప మడకశిర కన్వీనర్ నగేష్ ధను, గోపీనాథ్ దళిత హక్కుల పరిరక్షణ వ్యవస్థాపకుడు ఎం ఆర్ హనుమంతు రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్ రఘు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇరాన్ దేశంపై దాడులను ఖండించండి : సిపిఐ

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాలని భారత కమ్యూనిస్టు పార్టీ గుంతకల్లు పట్టణ సమితి ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్,ఎం,డి, గౌస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, ఇతర వ్యక్తులు హాజరయ్యారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో కూడా పెద్ద ఎత్తున పాల్గొని ముక్తకంఠంతో ఇరన్ పై ఇజ్రయిల్ అమెరికా చేస్తున్న దాడులను అఖిలపక్షం ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అమెరికా 80 దేశాలలో 750 ఆయుధ స్థావరాలను ఏర్పాటు చేసుకుని, తమ వద్దున్న ఆయుధాలను అమ్ముకోవడం కోసం దేశానికి, దేశానికి మధ్య యుద్ధ ధోరణి పెంచే విధంగా ఉసిగొలుపుతూ యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నారని అన్నారు. ఇరాన్ లోని పాఠశాలలోని 170 మంది విద్యార్థునీలా పైన అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు బాంబులతో సామూహిక హత్యలు చేశారనీ ఈ ప్రపంచంలో అంత మందిని చంపినా కూడా శిక్షించరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కాజీ సత్తార్ సాబ్, అంజుమాన్ నాయకులు వలి సాబ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. గోవిందు, వీరభద్ర స్వామి, సిపిఐ నాయకులు మురళీకృష్ణ, రామాంజినేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# బోరుబావికి స్టార్టర్లు,నూతన విద్యుత్ వైర్లు, పైపులు ఏర్పాటు.

**మడకశిర, రూరల్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఆమిదాల గొంది సీనియర్ తెదేపా నాయకులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని హెచ్ఆర్ పాలెం గ్రామంలో శనివారం బోరుబావులకు స్టార్టర్ లను నాయకులు రిపేరి చేయించి, నూతన కేబుల్ వైర్లను, పైపులను నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హెచ్ ఆర్ పాలెం గ్రామంలో ఉన్న మూడు బోరు బావులలో ప్రస్తుతం వేసవి కాలం కావడంతో నీరు అడుగంటడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం దిశగా బోరు బావులలో స్టార్టర్లను రిపేరి చేయించి, నూతన పైపులను, కేబుల్ వైర్లను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తమకు నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి, స్థానిక తెదేపా నాయకులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# మహిళాభ్యున్నతే లక్ష్యంగా వైసీపీ ముందడుగు

### – వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ, కుటుంబ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న మహిళలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. స్త్రీలు ఎక్కడైతే గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, ఈ రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళల భద్రత, రక్షణ కోసం 'దిశ' వ్యవస్థను తెచ్చామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా మహిళలకే అందజేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వైఎస్ఆర్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాలన్నీ మహిళాభ్యున్నతి కోసం తెచ్చినవేనని తెలిపారు. పిల్లల్ని బడికి పంపే తల్లులకు 'అమ్మ ఒడి'తో పాటు విద్యాదీవెన, వసతిదీవెన పథకాలను సమర్థవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలోని దాదాపు 31 లక్షల మంది మహిళలకు వారి పేరుమీదనే ఇళ్ల పట్టాలు అందజేశామని, డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పులకు సంబంధించి 'వైఎస్సార్ పావలా వడ్డీ' పథకం ద్వారా మొత్తం వడ్డీని ప్రభుత్వమే భరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్థికంగా చేయూతే కాకుండా లక్షలాది పేద కుటుంబాలలో వెలుగు నింపేందుకు వైసీపీ ఐదేళ్ల కాలంలో నవరత్నాల కింద ఏకంగా రూ.1,89,519 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశామని తెలియజేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళల పేరిట పొదుపు సంఘాలలో ఉండే రూ.25,571 కోట్ల రుణాన్ని నాలుగు దఫాలుగా నేరుగా మహిళల చేతికి అందజేశామని



పేర్కొన్నారు. కానీ నేడు చంద్రబాబు పాలనలో మహిళాసాధికారత, మహిళాభ్యున్నతి, మహిళల రక్షణ అనేవి మేడిపండు చందంగా మారిపోయాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సాఫీగా అమలైన పథకాలను ఈ ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. బీసీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకం ఊసే లేకుండాపోయిందని తెలిపారు. ఎన్నికల వేళ ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి రెండేళ్లు కావస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో అడుగు వేయాలని ఆకాంక్షించారు. మహిళాభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు.

# గొర్రెల కాపరుల పంట పండింది

### మేకకి మూడు పిల్లలు గొర్రెకి రెండు పిల్లలు పుట్టిన అరుదైన సంఘటన





**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలోని పొలాలలో శనివారం అరుదైన ఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని చిత్రచేడు గ్రామానికి చెందిన చిన్న రాజు మరియు అతని బృంద గొర్రెల కాపరుల బృందం లక్ష్యం పల్లి రోడ్డులో పక్కన గల పొలాలలో గొర్రెలను మేపుకుంటాండగా ఒక మేక మూడు పిల్లలకు జన్మ ఇవ్వడం జరిగింది. అదే మందలోని ఒక గొర్రె రెండు పిల్లలకు జన్మ ఇవ్వడం జరిగింది. మామూలుగా ఒక మేకకు రెండు పిల్లలు పుట్టడం సహజమని అలాగే ఒక గొర్రె ఒక గొర్రె పిల్ల పుట్టడం సహజమని కానీ నేడు ఒకే మందకు చెందిన బృందంలో మేకకు మూడు పిల్లలు పుట్టడం ఒక గొర్రె ఒక గొర్రె పుట్టడం సహజమని కానీ రెండు పుట్టడం అరుదు అని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు.

# పాంచజన్య శ్రీనివాసులుకు డాక్టరేట్

### ● సామాజిక సేవకు ప్రదానం ● అభినందనల వెల్లువ

**హిందూపురం మేజర్ న్యూస్:–** స్థానిక పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాల అధినేత పి.ఎస్. శ్రీనివాసులు అంతర్జాతీయ స్థాయిలో డాక్టరేట్ ను అందుకున్నారు. జర్మనీకి చెందిన సంస్కృత ప్రాచీన యోగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ డాక్టరేట్ ప్రదానం చేశారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేసినట్లు విశ్వవిద్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొన్న పి.ఎస్. శ్రీనివాసులు సర్టిఫికెట్‌ను కూడా అందుకున్నారు. విద్య, సేవా కార్యక్రమాలు, సామాజిక అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు, విద్యావేత్తలు మరియు విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టరేట్ అందుకోవడం పట్ల పి.ఎస్. శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. శ్రీనివాసులు డాక్టరేట్ అందుకోవడం పట్ల పాంచజన్య పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, పట్టణానికి చెందిన సామాజిక సేవకులు హర్షం వ్యక్తం చేశారు.



# నేడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట మహిళలతో నిరసన

### మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు జరిగిన అన్యాయంపై నిలదీత

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట మహిళా కార్మికులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు గోపాల్ నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నగరంలోని సిఐటియు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు జరిగిన అన్యాయంపై నిలదీసేందుకు పెద్ద ఎత్తున నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల నూతన కాంట్రాక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సన్నిహితుడు కావడంతో ఇక్కడి మహిళా ఉద్యోగులు 50 సంవత్సరాలు నిండిన కార్మికులు డిగ్రీ విద్యార్హత లేని సూపర్వైజర్లను కక్షకట్టుకొని తొలగించడం జరిగిందని తెలిపారు. దీనిపై అనేక దఫాలుగా నిరసనలను వ్యక్తం చేశామని మొండి వైఖరితో పేద కార్మికుల పొట్టలను కొడుతున్నారని దీనికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు




**కదిరి, మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్స్ కు పెండింగ్లో ఉన్న 12 నెలల జీతాలు ఇవ్వాలని, స్కూల్ ఆయాలను, స్వీపర్స్ ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ పాఠశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారంతో రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ లోని పాఠశాలల్లో స్వీ పర్సుగా పనిచేస్తున్న మహిళలకు 2024 ఫిబ్రవరి నుంచి 2025 ఫిబ్రవరి వరకు ఒక సంవత్సరం జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వారికిచ్చే ఆరు వేలు, నాలుగు వేల రూపాయల జీతం కూడా ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు, విద్యాశాఖాధికారులు ఒకరి మీద ఒకరు వేసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కదిరిలో శానిటేషన్ ఆయాలను తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పటి వరకు స్వీపర్లు, ఆయాలుగా పని చేస్తున్న వారిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీక్షలకు బి ఎస్ నాయకులు ప్రసాద్ మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ ఇందిరమ్మ, షాహిస్తా, కుళ్లాయమ్మ, చంద్రకళ, ప్యారిజాన్ సిఐటియు నాయకులు జి.ఎల్. నరసింహులు, బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యమే.. కుటుంబానికి అసలైన బలం

### – మారుతున్న జీవనశైలిలో మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 06:** మహిళ కుటుంబానికి మూలస్తంభం. ఇంటిని, పిల్లలను, ఉద్యోగాన్ని సమతుల్యం చేస్తూ అనేక బాధ్యతలు నిర్వహించే మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఆరోగ్యంగా ఉన్న మహిళే కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచగలదు. అందుకే ప్రతి మహిళ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం చాలా అవసరం.



డా. సురేఖ
కన్సల్టెంట్ ప్రసూతి & గైనకాలజిస్ట్
కిమ్స్ సవీర, అనంతపురం

మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, పోషకాహార లోపం, హార్మోన్ల మార్పులు వంటి కారణాల వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా), థైరాయిడ్ సమస్యలు, పీసీవోఎస్ (రుజూరా), వాటిని క్రమబద్ధీకరించడానికి పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడికాయ గింజలు, అవిసె గింజలు మరియు నువ్వులు తీసుకోవడం ముఖ్యం డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు, స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రక్తహీనత మహిళల్లో ఎక్కువ మన దేశంలో చాలా మంది మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో హీమోగ్లోబిన్ స్థాయి తగ్గిపోవడం వల్ల అలసట, తల తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆకుకూరలు, పప్పులు, ఖర్జూరాలు, దానిమ్మ వంటి ఇనుము అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం అవసరం.

#### హార్మోన్ సమస్యలు పెరుగుతున్నాయి

ప్రస్తుతం యువతుల్లో పీసీవోఎస్ సమస్యలు పెరుగుతున్నాయి. అనియమిత పీరియడ్స్, బరువు పెరగడం, మొటిమలు వంటి సమస్యలు కనిపిస్తాయి. వ్యాయామం, సమతుల ఆహారం, సరైన నిద్ర ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు.

#### గర్భధారణ సమయంలో జాగ్రత్తలు

గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలి. సరైన పోషకాహారం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు, ఫోలిక్ యాసిడ్ మరియు ఐరన్ మాత్రలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది తల్లి మరియు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది.

#### క్యాన్సర్ స్క్రీనింగ్ చాలా ముఖ్యం

రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో ముఖ్యమైనవి. 30 ఏళ్లు దాటిన మహిళలు క్రమం తప్పకుండా పాప్ స్మియర్ పరీక్షలు, రొమ్ము పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చు. ఆరోగ్యానికి ఐదు అలవాట్లు మహిళలు ఆరోగ్యంగా ఉండటానికి కొన్ని అలవాట్లు తప్పనిసరిగా పాటించాలి.

- **ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం**
- **సమతుల ఆహారం తీసుకోవడం**
- **సరైన నిద్ర**
- **ఒత్తిడిని తగ్గించుకోవడం**
- **క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు**

#### ఆరోగ్యమే మహిళా శక్తి

మహిళలు తమ కుటుంబాన్ని చూసుకునేంతగా తమ ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలి. ఆరోగ్యంగా ఉన్న మహిళే సమాజానికి, కుటుంబానికి బలంగా నిలుస్తుంది. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ తన ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు, భవనానికి స్థలం గుర్తింపు

## కలెక్టర్ స్పందన

**తనకల్లు, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం, భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు ప్రక్రియ వేగం పుంజుకుంది. లైబ్రరీ తదితర భవిష్యత్తు అవసరాల కోసం స్థలం చూపించాలని, గతంలో కోరగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ స్పందించినట్లు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చెరుకూరు గంగులయ్య తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ సూచనలతో బ్రాహ్మణపల్లి సమీపంలోని సర్వేనెంబర్ 179/16లో 0.91 ఎకరాల భూమిని అధికారులు గుర్తించారు. ఆ స్థలానికి బౌండరీలు నిర్ధారించి హద్దులు ఏర్పాటు చేసి, ప్రొసీడింగ్స్ ఫైల్‌ను అనుమతి కోసం కలెక్టర్‌కు పంపినట్లు తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తిని కలిసి చర్చించినట్లు చెరుకూరు గంగులయ్య పేర్కొ న్నారు. సంబంధిత స్థలానికి సంబంధించిన హద్దుల పత్రాలు కూడా అందజేసినట్లు తెలిపారు.అనుమతులు పూర్తైన వెంటనే అంబేద్కర్ విగ్రహం, భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఫుడ్ బాస్కెట్ ప్రచారం పై అవగాహన ర్యాలీ.

**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోనినిలకంఠాపురం, దాసప్ప పాలెం గ్రామాల్లో ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ఫుడ్ బాస్కెట్ క్యాంపెయిన్ భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా యం టి రమేష్ మాట్లాడుతూ, ఫుడ్ బాస్కెట్ యొక్క అవసరం, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆహారపు ప్రాముఖ్యతపై ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం హెచ్ అండ్ ఎన్ నవ్య గ్రామ ప్రజలకు ఆరోగ్యం కోసం



రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు బాస్కెట్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం తన ఆహారంలో వివిధ రకాల ధాన్యాలు పప్పులు కూరగాయలు ఆకుకూరలు పండ్లు ఉండేలా చూసుకోవాలని వారు తెలియజేశారు. ప్రధానంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి కుటుంబం తమ పొలాల్లో వివిధ రకాల పంటలు పండించి పోషకాహారం పొందాలని ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరికీ మంచి పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ఫుడ్ బాస్కెట్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని చేపట్టామని యంటి రమేష్ తెలియచేశారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహారం వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది, ఐ సి ఆర్ పి లు, కమ్యూనికేషన్ ఇన్ టర్న్లు, వివో ఏ తిప్పేస్వామి, వివో లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా మానవ హక్కుల కమిటీ సదస్సు

## కార్మికుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**అనంతపురం, మేజర్ న్యూస్ :** కార్మికుల హక్కులు వారి సంక్షేమానికి సంబంధించిన చట్టాల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ప్రజా మానవ హక్కుల కమిటీ (ప్రా=జ) రాయలసీమ విభాగం స్పష్టం చేసింది. అనంతపురంలో నిర్వహించిన 'కార్మికుల హక్కులు – చట్టాల బాధ్యత' విస్తృత స్థాయి సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ జడ్జి కురుబ క్రిష్టప్ప మాట్లాడుతూ... చట్టాల పట్ల అవగాహన లేకపోవడం వల్ల కార్మికులు దోపిడీకి గురవుతున్నారని, వారికి





న్యాయపరమైన రక్షణ కల్పించడంలో ప్రా=జ వంటి సంస్థల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, సి.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత మాట్లాడుతూ, కార్మికుల ఆరోగ్య భద్రత గురించి వివరించారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ హెడ్ డాక్టర్ శ్రీనివాస్ చారి, ఏడి డాక్టర్ కుమారి కార్మికులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి మాట్లాడారు.ప్రా=జ లీగల్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీమతి పద్మజ మేడం మాట్లాడుతూ, మహిళా కార్మికుల సమస్యలపై వారికి ఉన్న ప్రత్యేక చట్టాల గురించి వివరించారు. ఆర్.జి.ఎఫ్ స్టేట్ లీడర్ రాజా రత్నం, అడ్వకేట్ యువసేన స్టేట్ ప్రెసిడెంట్ చంద్ర చర్ల హరి వాల్మీకి కార్మికుల ఐక్యత, చట్టపరమైన పోరాటాల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ప్రజా మానవ హక్కుల కమిటీ ప్రతినిధులు, వివిధ రంగాల కార్మికులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూపురం భాష్యం పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** హిందూపురం భాష్యం పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డాక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. భాష్యం పాఠశాలల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, జెడ్ ఈ వో రవివర్మ, ప్రిన్సిపల్ అశోక్ కుమార్, హెడ్‌మాస్టర్ దీపిక విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కిండర్ గార్డెన్, ఐదవ తరగతి విద్యార్థులకు డిగ్రీలు, మెరిట్ సర్టిఫికెట్లు, స్పెషల్ అవార్డులు ప్రదానం చేశారు. డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, ఆధునిక సాంకేతికతలు



నేర్చుకోవాలని సూచించారు. "విద్య అనే ఆయుధంతోనే భవిష్యత్తును రూపొందించుకోవచ్చు" అని ఆమె అన్నారు.ప్రిన్సిపల్ అశోక్ కుమార్ స్వాగత



ప్రసంగంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెడ్‌మాస్టర్ దీపిక పాఠశాల విద్యార్థుల పురోగతి గురించి వివరించారు. రవివర్మ ప్రత్యేక అతిథిగా విద్యా విధానాలపై చర్చించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్పోర్ట్స్ ప్రదర్శనలతో కార్యక్రమం జరిగింది.పాఠశాల నిర్వాహకులు, టీచర్లు, తల్లిదండ్రుల సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు, ఒక గొర్రె మృతి

## జీవనోపాధి కోల్పోయిన గొర్రెల కాపరి ఆవేదన

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** చిల్ల కొండయ్యపల్లి గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బిల్లే శివయ్యకు చెందిన గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేసి భారీ నష్టం కలిగించాయి. ఈ ఘటనలో దాదాపు 30 గొర్రె పిల్లలు మరియు ఒక పెద్ద గొర్రె ప్రాణాలు కోల్పోయాయి. ఈ సంఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. స్థానికంగా అందిన వివరాల ప్రకారం, బిల్లే శివయ్య చాలా సంవత్సరాలుగా గొర్రెల పెంపకాన్ని తన ప్రధాన జీవనోపాధిగా కొనసాగిస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా సరైన వర్షాలు లేకపోవడం, పంటలకు సరైన మద్దతు ధరలు లేకపోవడంతో వ్యవసాయం ద్వారా ఆదాయం తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో కుటుంబాన్ని పోషించడానికి గొర్రెల పెంపకమే అతనికి ప్రధాన ఆదాయ వనరుగా మారింది. ప్రతిరోజులానే శివయ్య తన గొర్రెల మందను సమీప కొండ ప్రాంతానికి మేపడానికి తీసుకెళ్లి సాయంత్రం గ్రామం సమీపంలోని పాక వద్దకు తీసుకొచ్చాడు. అయితే అదే సమయంలో అక్కడికి చేరుకున్న వీధి కుక్కల గుంపు ఒక్కసారిగా గొర్రెలపై దాడి చేసింది. క్షణాల్లోనే పరిస్థితి అదుపు తప్పి, చిన్న గొర్రె పిల్లలపై కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి చంపివేశాయి. గొర్రెల కాపరి శివయ్య ఈ ఘటన గురించి మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. "ఒక రైతుకు పంట ఎంత ముఖ్యమో, మాకు గొర్రెలు ఈనడం కూడా అంతే ముఖ్యమైంది. ఆ పిల్లలు మా కుటుంబానికి వచ్చే ఆదాయం. ఒక్కసారిగా ఇలా పోయిపోవడంతో మా జీవనోపాధి దెబ్బతింది," అని కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ఘటనతో శివయ్యకు లక్షల్లో నష్టం జరిగినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఈ నష్టం మరింత భారంగా మారిందని వారు పేర్కొన్నారు.గ్రామస్థులు ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను వెంటనే స్పందించాలని కోరుతున్నారు. బాధిత గొర్రెల కాపరికి జరిగిన నష్టాన్ని అధికారులు పరిశీలించి తగిన పరిహారం అందించి అతని కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే గ్రామంలో వీధి కుక్కల సంఖ్య పెరిగిపోవడం వల్ల ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా స్థానిక సంస్థలు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపగా, బాధిత కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.



# అమరాపురం కాపునాడు మండల అధ్యక్షుడిగా జి విద్యాసాగర్

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కాపునాడు మండల అధ్యక్షుడిగా నడలుడము గ్రామానికి చెందిన బలిజ గోవిందప్ప కుమారుడు



పాత్రికేయుడు జి విద్యాసాగర్ ను ఎంపిక చేసినట్లు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ మరియు రాయలసీమ కాపు నాడు అధ్యక్షుడు పూల పాండురంగ లు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాపునాడు అధ్యక్షుడిగా ఎంపికైన జి విద్యాసాగర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బలిజ కులస్తులు అత్యధిక సీట్లలో విజయం సాధించడానికి బలిజ సోదరుల సహాయ సహకారాలతో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. బలిజల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా నిరుపేద కాపు బలిజ విద్యార్థుల ఉన్నత చదువులు చదువుకోడానికి కాపునాడు సంఘం తరపున సహాయ సహకారాలను అందించడానికి కృషి చేస్తానన్నారు. రాజకీయంగా ఆర్థికంగా బలిజల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. మండల కాపునాడు అధ్యక్షుడిగా తన ఎంపికకు సహకరించిన కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మండల కాపునాడు అధ్యక్షుడుజి విద్యాసాగర్ తెలిపారు.

# కూడేరులో ఘనంగా బిజెపి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్

### బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం నందు భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్రవ్యాప్తంగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు, పీవీఎస్ మాధవ్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం స్థానిక మండల కేంద్రమైన కూడేరు భగవతి శివరావ్ ఫంక్షన్ భవనం నందు శనివారం బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శిసంధి రెడ్డి శ్రీనివాసులు బిజెపి స్టేట్ సేల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, నాగసముద్రం శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర నాయకులు కొలిమి రామాంజనేయులు, బి గోపాల్ పై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి పార్టీకి సంబంధించిన ఏడు కాలాంశములు పై కార్యకర్తలకు



పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాస్ కార్యక్రమం పై బిజెపి నేతలు నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేపట్టారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకము నుండి భాజపా పార్టీ దేశవ్యాప్తంగా కార్యకర్తల నుండి ఎలా ప్రజల ముందుకు వచ్చింది భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు ఏమిటి కార్యకర్తలు ఎలా క్రమశిక్షణతో పార్టీ కోసం దేశం కోసం ప్రజల కోసం ఎలా పాటుపడాలి అని గ్రామస్థాయి నుండి పోలింగ్ బూత్ నుండి పార్టీని



ముందుకు తీసుకు రావడం పై కార్యకర్తలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నాయకుల ఉపన్యాసాలపై కార్యక్రమం ముగిసినది. ఈ కార్యక్రమంలో కూడేరు మండల వ్యాప్తంగా దాదాపు 200 మంది నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుకార్యక్రమంలో మాజీ బిజెపి మండల అధ్యక్షులు ఆంజనేయులు బిజెపి జిల్లా కిసాన్,మోర్చానాయకులు.రామాంజనేయులుకొర్రకోడు గోపాల్,బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కె మలోబులు, కొత్తపల్లి బోయ ఈశ్వరయ్య, ఈశ్వరయ్య, బిజెపి దళిత మోర్చా నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, ఎస్టీసెల్ జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# వెలుగు సంఘం రైతు కు ఉత్పత్తి కేంద్రంలో వ్యవసాయ పనిముట్లు తక్కువ ధరకే విక్రయం

### ఎఫ్పిఓ సిసి దేవరాజు, వృత్తి మేనేజర్ నరసింహ

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘం కార్యాలయంలో రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు , ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఫ్పిఓ సిసి దేవరాజు, వృత్తి సంస్థ మార్కెటింగ్ మేనేజర్ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన డ్రిప్ పరికరాలు,వేపపిండి,మంచింగ్ పేపర్స్,స్ప్రేయర్ లు, ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు,పైపులు ,టార్బల్, గ్రీన్ సైడ్ బాల్ , మందు స్ప్రేలు డ్రమ్ములు , తదితర వస్తువులు తక్కువ ధరలతో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని కావున ప్రజలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# మర్తాడు ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నేడు అతివలు అన్ని రంగాలలోనూ ముందున్నారని, అంతరిక్షం సైతం అతివల సొంతం అయిందని, ఉపాధ్యాయురాలు జరీనా అన్నారు. గార్లదిన్నె మండలం మర్తాడు



గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో జరిగిన మహిళ దినోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విథ్యార్థిని హఫ్సా ను ఘనంగా సన్మానించారు. ఇదే కార్యక్రమం లో జరీనా ని పిల్లలు మెచ్చిన టీచర్ అవార్డు తో సన్మానించారు. ఇదే కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ని సన్మానించారు. ఇదే కార్యక్రమం లో చిత్రాలు గీసిన చిన్నారులకు బంగారు, వెండి పతకాలు కైవశం చేసుకున్నారు. బంగారు పతక విజేతలు : ఆయేషా, శిరీష, వనజ, హర్షిత, జాస్మిన్, లోకేశ్వరి, నాగనందన్, వంశీకృష్ణ, హెశ??వంత్, వెండి ప తక విజేతలు :నితిన్, నవీన్, మోక్షిత్, జస్ కుమార్, ఖాశిం అందుకున్నారు. చిన్నా రులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు ఎల్. ఆర్. వెంకటరమణ ను అభినందించారు. మండల మొదటి, రెండవ విధ్యాదికారులు తారాచంద్రానాయక్, వెంకట రమణ నాయక్ అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో నాగరాజు, వసుంధర, ఆదినరసమ్మ, శివమ్మ, నాగలక్ష్మి, సుంకమ్మ,పిల్లలు తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

# గుంతకల్లులో ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### – జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఈ నెల 18, 19 తేదీలలో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలు ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జై రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఏఐటియుసి జిల్లా విస్తృతస్థాయి సమావేశం శనివారం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేష్ గౌడ్ నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికులందరిని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం పోరాడేందుకు సంసిద్ధం కావాలనీ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూడా ఏప్రిల్ 27,28,29 తిరుపతిలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నారనీ,. మూడు సంవత్సరాల ఒక్కసారి ఈ మహాసభలు నిర్వహించుకుంటామణి, ఈ మహాసభల్లో కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాలు కొనసాగించడం కోసం ప్రణాళిక రూపొందించుకుంటామని



తెలిపారు. దేశంలో ప్రధానమంత్రి ఇప్పటికి 12 సంవత్సరాలు పూర్తికావస్తున్న కార్మికుల పట్ల పరోక్షంగా వ్యవహరిస్తూ, విశాఖ స్టీల్ ప్లాంట్, ఎల్ఐసి రైల్వే వంటి ప్రభుత్వ సంస్థలన్నీ కూడా ప్రైవేటి కరణ చేస్తూ కార్మికుల కడుపుకొడుతూన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. 8 గంటల పని విధానాన్ని చేయాలి. కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలనీ,. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పున ప్రారంభించాలి. ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. ఆటో డ్రైవర్లకు, హమాలీలకు,వీధివిక్రయిదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. మెడికల్ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్యల పరిష్కారం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఇప్పటికైనా కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రాబోయే రోజుల్లో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు జి.చిరంజీవి, ఏఐటిసి జిల్లా కార్యదర్శి గోవిందు, రాజు, ఈశ్వరయ్య, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్, జిల్లా కార్యదర్శి అక్బర్, ఆటో యూనియన్ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కృష్ణ నాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహిళా దినోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ సమీపంలోని మదనపల్లె రోడ్డులో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరుకానున్నారని కమిషనర్ తెలిపారు. అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో పలువురి మహిళలకు సన్మాన కార్యక్రమం సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కౌన్సిలర్లతోపాటు మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలకు మరియు కళాశాలకు అడ్మిషన్ కోసం దరఖాస్తు నమోదు



**గుడిబండ మేజర్ న్యూస్:** 2026-2027 అడ్మిషన్స్ దరఖాస్తు కొరకు ఈనెల 12 నుంచి అప్లికేషన్లు తీసుకొనబడును ఆరవ తరగతి 40 సీట్స్ ఎంపీసీ గ్రూప్ ఇంటర్మీడియట్ ఫస్టియర్ 40 సీట్స్ సెకండియర్ 30 సీట్స్ అప్లికేషన్స్ తీసుకొనబడు గుడిబండ మండలం కరికెర లో కేజీబీవీ పాఠశాల/కళాశాల నందు సీట్లకు దరఖాస్తు ప్రిన్సిపాల్ వై రమాదేవి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓ రమాదేవి ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రైలు కిందపడి 30మూగజీవాల మృతి

### హెు స గుడ్డం లో ఘటన



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని హెుస గుడ్డం గ్రామలో ని గొర్రెలు మేతమేయడానికి వెళుతుండగా అకస్మతగా రైల్వే ట్రాక్ పై మూగజీవాలు దాటుతుండగా ఒక్కసారిగా బళ్లారి – చిక్కుజూర్ రైలు రావడంతో రైలు కిందపడి దాదాపు 30 గొర్రెలు మృతి చెందినట్లు బసప్ప అనే గొర్రెల యజమాని తెలిపారు... ఘటన స్థలాన్ని రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాయి వంశీకృష్ణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పరిశీలించారు.... ఈ ఘటనపై గొర్రెల యజమాని బసప్ప మాట్లాడుతూ దాదాపు 3 లక్షల మేర నష్టం వాటిల్లడంతో గొర్రెల యజమాని లబోదిబో అంటూ కన్నీటి పర్యంతమయ్యారు... ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గొర్రెల యజమాని తెలిపారు...

# అక్రమ మట్టి తవ్వకాల పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు సమీపంలో ఎర్రి తాత తిప్ప వెనక భాగంలో ఉన్న కొండగుట్టను అక్రమంగా తవ్వి మట్టిని తరలిస్తున్న అక్రమాలపై అనంతపురం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి బి చెన్నారాయుడు తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న కొండ పోరంబోకు బంజరు భూములలో మట్టిని తవ్వి జాతీయ రహదారులకు, పెట్రోల్ బంకుల ఏర్పాట్లకు యాదేచ్ఛగా పెద్ద సంఖ్యలో వాహనాలు జెసిబి లు పెట్టి మట్టిని కాంట్రాక్టర్లు, ప్రైవేట్ వ్యక్తులు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూములలో మట్టిని తవ్వి కొంతమంది కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఇదే విషయాన్ని అనేక మార్లు సిపిఐ పార్టీ తరపున స్థానిక రెవిన్యూ, పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కు కావడం వల్లే ఈ అక్రమ మట్టి తవ్వకాలు విపరీతంగా జరుగుతున్నాయని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా యదేచ్ఛగా అధికారుల కళ్ళు ముందే జెసిబి లతో మట్టిని తవ్వి వందల వాహనాల టిప్పర్లలో తరలిస్తున్న ప్రశ్నించే వారే కరువయ్యారన్నారు. ఈ తవ్వకాల వల్ల వ్యవసాయ భూములు అలాగే జాతీయ రహదారులు కూడా దెబ్బతింటున్నాయని ఆరోపించారు. ప్రకృతి సంపదను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని చట్ట విరుద్ధంగా మట్టి తవ్వకాలలో పాల్గొనే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా మట్టి తవ్వుతున్న వారిపై స్థానిక అధికారుల ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతున్నట్లు ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా తవ్విన మట్టికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అలాగే వాహనాల రాకపోకలకు సంబంధించిన సాక్షాలను కూడా కలెక్టర్ కి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో
# అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం 3వ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డైరెక్టర్లు ఎంపి. శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ జి. లావణ్యరామ్,ముఖ్య అతిథిగా మమత శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులకు సరదా ఆట పాటలతో అలరించారు. డైరెక్టర్లు మాట్లాడుతూ.. స్త్రీల ఓర్పు, సహనం, సృష్టికి మూలం స్త్రీ అంటూ పాట రూపంలో స్త్రీల మీద వారికి ఉన్న గౌరవాన్ని తెలియజేసారు. గెలిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు కూడా తమ భావాలను అందరితో పంచుకున్నారు. మహిళాలు వంట గదిలోనే కాకుండా అందరితో కలవడం వాళ్ళకి ఎంతో సంతోషాన్నిచ్చిందని పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. చివరిగా కేక్ కటింగ్ చేసి ఈ కార్యక్రమాన్ని ఆనందంగా ముగించారు.

## పీవీకేకే ఐటీలో ఘనంగా
# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆటానమస్)లో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బల్లా పల్లవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించి, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో ముందుకు సాగాలని ఆమె సూచించారు. సమాజంలో మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ మహిళల సాధికారతకు విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కళాశాలలో మహిళా విద్యార్థులు, సిబ్బందికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. పి. దీప్తి జోర్ధానా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. కె. మనోహర్ రెడ్డి, శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. సుబ్బారావు, మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డా. ఏ పావని తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలి

.. ఆర్డిటి ఏటిఎల్ పద్మావతి



**రామగిరి మేజర్ న్యూస్:** మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని అప్పుడే సమాజంలో అత్యంత విలువను పొందుతారు అని మామిళ్ళపల్లి ఏరియా ఆర్డిటి ఏటిఎల్ పద్మావతి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం కనగానపల్లిలో మహిళలకు ఆర్థికంగా చేయూతనివ్వడం కోసం ఆర్డిటి తరుపున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలోనూ రాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది ,మహిళలు పాల్గొన్నారు.

## ఎస్‌వి కళాశాలలో ముగిసిన
# జాతీయ స్థాయి హ్యాండ్స్
## – ఆన్ వర్క్‌షాప్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని డిగ్రీ , పీజీ కళాశాలలో వాణిజ్య , మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో “అడ్వాన్స్‌డ్ ఎక్సెల్ ఫర్ బిజినెస్ డిసిషన్ మేకింగ్ అండ్ ఫైనాన్షియల్ మోడలింగ్” అనే అంశంపై ఐదు రోజుల జాతీయ స్థాయి హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ శనివారం విజయవంతంగా ముగిసింది .ఈ వర్క్‌షాప్‌కు జెఎన్‌టీయూఏ అధ్యాపకులు డా. పి. శ్రవణ్ కుమార్ శర్మ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. పి. శ్రవణ్ కుమార్ శర్మ విద్యార్థులతో ఇంటరాక్టివ్ , ప్రాక్టికల్ హ్యాండ్స్-ఆన్ సెషన్లను నిర్వహించారు. అడ్వాన్స్‌డ్ ఎక్సెల్‌లో బిజినెస్ డిసిషన్ మేకింగ్ ఫైనాన్షియల్ మోడలింగ్‌కు సంబంధించిన ఆధునిక పద్ధతులను విద్యార్థులకు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ప్రాక్టికల్ మరియు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు. విద్యార్థులకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని సార్లు నిర్వహించాలని కోరారు.ఈ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించేందుకు కళాశాల వైస్-చైర్మన్ సి. చక్రధర రెడ్డి విద్యార్థుల ప్రయోజనార్ధం ఉదారంగా సహకరించారు.




అనంతరం ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు ఆధునిక వ్యాపార నిర్ణయాలు తీసుకోవడంలో, ఆర్థిక విశ్లేషణలో ఉపయోగపడే విలువైన పరిజ్ఞానాన్ని పొందుటకు సహాయ పడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.ఏ.వి. ప్రసాద్ వాణిజ్య , మేనేజ్‌మెంట్ విభాగానికి సంపూర్ణ మద్దతు అందిస్తూ ఎలాంటి అంతరాయం లేకుండా కార్యక్రమం సజావుగా జరిగేలా సహకరించారు.కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ. శ్రీనాథ్ విభాగానికి మార్గదర్శకత్వం అందించారు. వర్క్‌షాప్ సమన్వయకర్త ఎస్. మొహమ్మద్ గయాజుద్దీన్ , విభాగాధిపతి టి. నాగలక్ష్మి, ఇతర అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో విద్యార్థులు నూతన ఆవిష్కరణలను
# రూపొందించాలి
## – ఎస్ వి ఐ టి లో ఘనంగా ఎలక్ట్రో మానియా 2026

**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలను రూపొందించాలని కృష్ణదేవరాయ యూనివర్సిటీ సీఈవో చంద్రమౌళి అన్నారు . శనివారం మండల పరిధిలోని ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఎలక్ట్రో మానియా 2026 జాతీయ సాంకేతిక కార్యక్రమాన్ని రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్కే యూనివర్సిటీ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈవో చంద్రమౌళి హాజరయ్యారు . ఈ సందర్భంగా విద్యార్థులకు పి పి టి ప్రజెంటేషన్, సర్క్యూట్ హంట్ ,క్విజ్ , ప్రాజెక్ట్ ఎక్స్ పో ,పోస్టర్ ప్రజెంటేషన్ ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు . అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ జరిగిన విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి



ఉండాలని నేటి పోటీ ప్రపంచంలో ప్రతిరోజు కొత్త విషయాలు నేర్చుకోవాలని సాంకేతికతతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు . అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శర్మ , చైర్మన్ కృష్ణారెడ్డి ,వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి ,ఎండి రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ,వైస్ ప్రిన్సిపల్ విజయభాస్కర్ ,ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రెడ్డి , వలి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## దళిత యువకుడిపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు
# నమోదు చేయాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కలగల్ల గ్రామం లో ఎస్సీ యువకుడు ధనంజయ పై దాడికి పాల్పడిన అదే అదే గ్రామంలోని బిసి వర్గాల వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్సీ ఎస్టీ బిజినెస్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధనుంజయను శనివారం దళిత సంఘాల నాయకులు పరామర్శించి ... విషయం అడిగి తెలుసుకున్నారు. ఎల్లన్న మాట్లాడుతూ దళిత ధనుంజయ మూడు రోజుల క్రితం మట్టి చెట్ల కోసం ఈత బట్టలు కోత కోసి.. ఎండ పెట్టారన్నారు. ఈ పట్టలను గ్రామానికి చెందిన కురుబ అనిల్, ఈడిగ వెంకటేష్, మరి కొంతమంది కొంతమంది కలిసి వేరే వారికి విక్రయించారని, విషయం తెలుసుకుని ధనుంజయ.. అనిల్ తో పాటు మిగతా వారిని ప్రశ్నించగా.. మాదిగ నా కొడకా మమ్మల్ని అడుగుతావా అమ్ముతాము ఎవరు కి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ కులం పేరు తో తిడుతూ దాడి చేయడం దుర్మార్గమన్నారు. ధనుంజయ ఊపిరితిత్తుల పై బలంగా దాడి చేయడంతో..శ్వాస తీసుకోవడం కష్టంగా ఉందని , దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలోమాదిగ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పశులూరి ఓబులేసు, సిపిఎం నాయకులు చిన్న రాయుడు, దళిత సంఘాల నాయకులు ఎంఎస్ఎఫ్ లీడర్ నగేష్, ముస్తూర్ రామకృష్ణ, ఆ గ్రామ యువకులు కిరణు,గోవిందు ఉన్నారు.




## ఖరీదైన వైద్యం ఉచితంగా అందించడం
# అభినందనీయం..
## మున్సిపల్ చైర్‌పర్సన్ డి ఈ రమేష్ కుమార్

**హిందూపురం మేజర్ న్యూస్:-** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హిందూపురం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో వైదేహి ఉమెన్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ చే స్థానిక ఐఎంఏ నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ పరీక్షలు మెజీషియన్ గైనకాలజీ ,మధుమోహ పరీక్షలు, శిశు వైద్యం, దంత వైద్యం ఉచితంగా అందించే సౌకర్యం కల్పించారు. ఈ వైద్య శిబిరం మున్సిపల్ చైర్ పర్సన్ డి రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో నగరాలు అతీతంగా నాణ్యమైన ఆరోగ్య సేవలను వైదేహి ఉమెన్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ వారు అందించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిరుపేద మహిళలు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్పొరేట్ సంస్థలలో మాత్రం లభించే పరీక్షల సైతం ఉచితంగా అందించడం వీరికి సేవకు దర్పణం పడుతుందని ముఖ్యంగా మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని మహిళా ఆరోగ్య పరిరక్షణ అందరూ చేపట్టాలని చైర్పర్సన్ డి ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యురాలు ఉమా ఆర్య, డాక్టర్ల వెంకట్ రమణ, నరసింహారెడ్డి ,లోకేంద్రనాథ్ ,కౌన్సిలర్లు సతీష్ కుమార్, గిరీష్, నాయకులు బాలాజీ మనోహర్, దుర్గా నవీన్ ఆదిల్ పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బెస్ట్ యూనివర్సిటీలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కరువు

## యూనివర్సిటీకి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలి

## యూనివర్సిటీ హాస్టల్స్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### యూనివర్సిటీ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించిన ఏఐఎస్ఏ, పీడీఎస్యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షులు శివ కుమార్, పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ గోరంట్ల మండలంలోని బెస్ట్ యూనివర్సిటీలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. వందలాది మంది విద్యార్థులు చదువుకుంటున్న ఈ విద్యాసంస్థలో ఇప్పటికీ ప్రాథమిక సదుపాయాలు లేకపోవడం బాధాకరమని వారు విమర్శించారు. విద్యార్థుల భద్రత, సౌకర్యాల విషయంలో యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా యూనివర్సిటీకి సరైన కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల భద్రత సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఎవరైనా యూనివర్సిటీ ప్రాంగణంలోకి సులభంగా ప్రవేశించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో విద్యార్థుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే యూనివర్సిటీ చుట్టూ బలమైన కాంపౌండ్ వాల్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు తమ బైక్‌లు మరియు ఇతర వాహనాలను నిలిపివేయడానికి సరైన వాహనాల పార్కింగ్ స్థలం లేదా వెహికల్ స్టాండ్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపివేయాల్సి వస్తోంది. దీనివల్ల రద్దీ పెరగడంతో పాటు వాహనాల దొంగతనం జరిగే ప్రమాదం కూడా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. వెంటనే సరైన ప్రణాళికతో వెహికల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇంకా యూనివర్సిటీ ముందు బస్సు షెల్టర్ లేకపోవడం వల్ల విద్యార్థులు వర్షం, ఎండల మధ్య బస్సుల కోసం రోడ్డు పక్కనే నిలబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఇది ముఖ్యంగా విద్యార్థినులకు మరింత ఇబ్బందిగా మారుతోంది. కనీసం ఒక బస్సు షెల్టర్ కూడా లేకపోవడం యూనివర్సిటీ అభివృద్ధి స్థాయిని ప్రశ్నించేలా ఉందని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ యాజమాన్యం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు, యూనివర్సిటీ ముందు బస్సు షెల్టర్ నిర్మాణం వంటి పనులను తక్షణమే చేపట్టాలని కోరారు అదేవిధంగా యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద స్పీడ్ బ్రేకర్ లేకపోవడం వల్ల విద్యార్థులకు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది అందువలన వెంటనే యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి కోరారు బెస్ట్ యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్టర్ జయప్రకాశ్ కి ఈ సమస్యలు యాజమాన్యాల దగ్గరకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు హర్ష కుమార్, ప్రతాప్, రమేష్, బద్రి, చిన్నా, మనోజ్, మహేంద్ర, లోకేష్, నాజీర్, గణేష్, రాజు పాల్గొన్నారు.




# దళిత రైతుకూలిపై దాడి..

**కూడేరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కలగళ్ల గ్రామ నివాసి సింగంపల్లి మాదిగ ధనుంజయ పై శుక్రవారం అదే గ్రామ నివాసి అయిన కురుబ ప్రభాకర్ కురుబఅనిల్ మరికొందరు కలిసికులం పేరుతో దుసిస్తూ చేతికి అందిన వస్తువులతో ధనుంజయ పై దాడి చేసినట్లు వారి కుటుంబ సభ్యులు దళిత నాయకులు విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరుతో దూషిస్తూ మాది లంజా కొడకా అంటూ దాడిచేసి కిందికి పడేసి దమ్ముల మీదనే కాళ్లతో తొక్కారని నేను వ్యవసాయ పనులను నిమిత్తమై ఈతాకు కోసుకుని ఉంటిని.ఇదే ఈతాకునే పైనా వారే కోసినట్లు కానపారిచిఅగ్రవర్ణ కులస్థులు దౌర్జన్యంగా మా ఈతాకును అమ్ముకోవడం జరిగిందని దేవుని న్యాయము అని అడగకనే నాపై వారు దౌర్జన్యం చేసి కొట్టారు నేను కూసిన ఈ తాకును వారే అమ్ముకున్నారు. కావున దళితులపై దాడి చేసిన వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేయాలని దళిత సంఘాలు నాయకులు పోలీసు వారిని కోరుతున్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయకపోతే ప్రజాస్వామ్య ఉద్యమాలతో చేపట్టడం జరుగుతుందని వారు విలేకరులకు తెలియజేశారు. ప్రస్తుతం ధనంజయ ఆరోగ్యం సీరియస్ గానే ఉన్నదని దమ్ములపై తొక్కడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు..



# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణ కళ్యాణ్ నియామకం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం భారతి జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణ శనివారం నియమితులయ్యారు. అఖిల్ భారత విద్యార్థి పరిషత్ లో (ఏబీవీపీలో) కృష్ణ కళ్యాణ్ విద్యార్థి సమస్యల కోసం చేసిన పోరాటాలను . నాయకత్వం గుర్తించి భారతీయ జనతా యువమోర్చా జిల్లా కమిటీలో అవకాశం కల్పించారు. నరేంద్ర మోడీ కలగన్న భారతదేశాన్ని వికసిత్ భారత్ గ్రామీణ యువకులకు పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు కృషి చేస్తానని కృష్ణ కళ్యాణ్ తెలిపారు.



# స్మశాన వాటికలకు స్థలం చూపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం : సాకే హరి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల చేరుకున్న జీపు జాతలో లో సాకే హరి శింగనమల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాలర్పించారు. దళితులకు స్మశానాలు చూపకపోతే శవాలతో ఉద్యమాలు చేస్తామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి హెచ్చరించారు.స్మశాన సాధన జీపు జాత 3వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ,సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందామని గొప్పలు చెబుతున్న పాలకులు దళిత,గిరిజనులు మృతి చెందితే పూడ్చడానికి ఆరడుగుల స్థలం చూపలేక పోవడం సిగ్గు చేటన్నారు.ప్రతిసారి శవాలను ఇళ్ళ ముందు ఉంచుకొని ఎక్కడ అంతక్రియలు చేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకుందన్నారు.కుల వివక్షత,అంటరానితనం, బానిసత్వము నేటికీ కొనసాగుతుండటం బాధకరమని తెలిపారు.స్మశాన వాటికల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎండి నాగభూషణం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అల్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లో జాయిన్ సెక్రటరీగా ఎండి నాగభూషణం జెఎన్టిటియుఏ ఓటిపిఆరఐ సూపరింటెండెంట్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా నియామకానికి కృషి చేసిన ఎయుఎన్టీఈఎఎ ప్రెసిడెంట్ తిమ్మప్పకి, జనరల్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యంకి ప్రత్యేక ధన్యవాదములు. తెలిపారు. ఎండి నాగభూషణం మాట్లాడుతూ.. గతంలో కూడా నేను జెఎన్టియుఏ ప్రెసిడెంట్గా స్పోర్ట్స్ సెక్రటరీగా రెండు సార్లు ఎయుఎన్టిఈఏ వైస్ ప్రెసిడెంట్గా ప్రస్తుత స్టేట్ కమిటీలో జాయిన్ సెక్రటరీగా అవకాశం రావడం సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్డీఎఏ కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకి పిఆర్సి, డిఎలు హెల్త్ కార్డు తదితర అంశాలుపై సానుకూలంగా ప్రభుత్వం నిర్ణయం వస్తుంది డా. ఎండి నాగభూషణం తెలిపారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- మహిళల సాధికారత, సమాన హక్కులు అవసరం ...
- వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజ్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్. సింధు ప్రముఖ గైనకాలజిస్ట్ తిరుమల హాస్పిటల్,ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల సెక్రటరీ నిర్మలమ్మ , ప్రిన్సిపల్ సరిత ఎక్సైజ్ సీఐ అన్నపూర్ణ, ఐద్వా నగర ప్రధాన కార్యదర్శి అశ్విని, నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు శైలజ, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై మహిళల సాధికారత, సమాన హక్కుల అవసరం పై మాట్లాడారు. మహిళల ఆరోగ్యం, గౌరవం మరియు సమాజంలో సమానత్వం గురించి చాలా విపులంగా మాట్లాడారు. గర్భాదారణ సమయంలో కొందరు స్కానింగ్ చేయించుకుని బిడ్డ అమ్మాయా, అబ్బాయా అని తెలుసుకోవడానికి ప్రయత్నించడం సమాజంలో ఇంకా జరుగుతున్నటువంటి దురాచారం అని ఆమె పేర్కొన్నారు. బిడ్డ లింగం తెలుసుకోవడం చట్ట విరుద్ధమని, అమ్మాయి పుట్టడం ఎప్పుడూ తక్కువ కాదు అని, ఆమె స్పష్టం చేశారు. ప్రతి బిడ్డ సమానమే అని అమ్మాయిలను అనుగదొక్కే ఆలోచనలను సమాజం విడిచి పెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. అమ్మాయి పుట్టిన గర్వంగా స్వీకరించే భావన సమాజంలో పెరగాలని, మహిళల గౌరవం కాపాడటమే నిజమైన మహిళా దినోత్సవం యొక్క ఉద్దేశమని ఆమె తెలిపారు. ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజ్ సెక్రటరీ నిర్మల మాట్లాడుతూ విద్య మహిళలకు శక్తిని అందించే గొప్ప ఆయుధమని పేర్కొన్నారు.విద్య ద్వారా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎక్సైజ్ సీఐ.అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు వస్తే సమాజంలో అనేక మార్పులు సాధ్యమవుతాయని ఆమె అన్నారు.ఐద్వా నగర ప్రధాన కార్యదర్శి అశ్విని మాట్లాడుతూ మహిళలు బలహీనులు కారు, మహిళలు మార్పు తీసుకురాగల శక్తి కలవారు అని మహిళాభివృద్ధియే సమాజ అభివృద్ధి, మహిళల గౌరవమే దేశ గౌరవం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ బిఎన్ డిగ్రీ కాలేజ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శ్రీమతి దేవకి మణి, కో-ఆర్డినేటర్ శ్రీమతి కె.శారద,మెంబర్స్ పుణ్యవతి ఫిరోజా,శాంతి,మాలతి, జైనువేగం,మంజువాణి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పెద్ద ఎత్తున విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి ఐదు పనులు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు అంశంపైన టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ వారు బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమ బహుమతి స్వర్ణ పథకం జి. అనూష, ద్వితీయ బహుమతి రజిత పథకం పి .జనార్ధన్, తృతీయ బహుమతి కాంస్య పథకం ఎం. అహల్యలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నారాయణ, డాక్టర్ ఎస్.రామాంజనేయులు పథకాలు, ప్రశంస పత్రాలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నారాయణస్వామి జయంతి, కామాక్షి, వరలక్ష్మి, శ్రీలక్ష్మి, చైతన్య పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను హెచ్.ఓబుళపతి, కృష్ణ నాయక్ మండల విద్యాశాఖ అధికారులు, గ్రామ ప్రజలు అభినందించారు.



## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో మహిళా వ్యాపారుల ప్రొడక్ట్ ఎక్స్పో ప్రారంభం




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూ అనంతపురం ప్రాంగణంలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అనంతపురం స్పోక్లో విమెన్ ఎంట్రప్రెన్యూర్స్ ప్రోడక్ట్ ఎక్స్ పో-2026 శనివారం ప్రారంబించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఎక్స్పో ద్వారా మహిళా వ్యాపారులకు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునే వేదికను కల్పించడం, మహిళా ఆధ్వర్యంలోని వ్యాపారాలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ హాజరై మాట్లాడుతూ.. మహిళా వ్యాపారులను ప్రోత్సహించే దిశగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అభినందనీయమని తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడం, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శన్ రావు, జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు మల్లకలవ శ్రీలత, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అనురాధ, రుడ్సెట్ డైరెక్టర్ విజయలక్ష్మిలు వారివారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు. ఎక్స్పో మొదటి రోజు సందర్శకుల నుండి మంచి స్పందన లభించగా, ఈ కార్యక్రమం రేపు కూడా కొనసాగనుంది. మహిళా వ్యాపారులు రూపొందించిన వివిధ ఉత్పత్తులను సందర్శించి కొనుగోలు చేసే అవకాశం ప్రజలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.




## రిషి విద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రిషి విద్యాలయలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులను పాఠశాలకు ఆహ్వానించి మహిళల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి, సమాజానికి బలమైన స్థంభాలని అన్నారు. మహిళల ప్రోత్సాహం వల్లే పిల్లలు మంచి భవిష్యత్తును నిర్మించగలరని తెలిపారు. సీఏఓ రవీంద్ర మాట్లాడుతూ మహిళలు తమపై నమ్మకం పెట్టుకుని జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి మాట్లాడుతూ తల్లి ప్రతి పిల్లవాడి జీవితంలో మొదటి గురువని తెలిపారు. మహిళలు తమను తాము గౌరవించుకోవడం, తమ విలువను గుర్తించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. అనంతరం తల్లుల కోసం వివిధ రకాల ఆటలను నిర్వహించారు. విజేతలకు పాఠశాల యాజమాన్యం ద్వారా బహుమతులు అందజేశారు. తదుపరి అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

